


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 161 | కర్నూలు | మంగళవారం జూలై 08 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం : ప్రధాని మోదీ



బ్రెజిల్ జూలై 7,(శ్రీచక్ర) ;జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి .'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్తావించలేదు

# కేవలం రూ.100తో భూముల రిజిస్ట్రేషన్..

అమరావతి, జులై 07:(శ్రీచక్ర) ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో నామమాత్ర ఫీజుతో.. వారసత్వ భూముల సక్సెషన్ రిజిస్ట్రేషన్లు త్వరలో ప్రారంభించేందుకు సర్కారు వడివడిగా అడుగులు వేస్తోంది. చర్యలను వేగవంతం చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం సదరు ఆస్తి విలువ రూ. 10 లక్షల లోపు ఉంటే.. రూ. 100, అంతకంటే ఎక్కువ ఉంటే రూ. 1000 ఫీజును స్టాంపు డ్యూటీ కింద తీసుకోనున్నారు.

**అందుకే ఈ నిర్ణయం..** ఆస్తి యజమానులు మరణించిన అనంతరం వారసులకు సంక్రమించే వాటికి మాత్రమే గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తారు. తల్లిదండ్రులు మరణించిన అనంతరం వారసత్వంగా వచ్చే ఆస్తులను వారసులు.. తహసీల్దారుకు దరఖాస్తు చేసి, కాగితాలపై రాసుకుంటున్నారు. అయితే వీటికి మ్యుటేషన్లు జరగడం లేదని.. తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పలుమార్లు తిప్పుతున్నారంటూ ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. గత ఒక్క ఏడాదిలో 55 వేలకు పైగా ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయి. అదీకాక.. తమ ఆస్తికి ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించాలనే ఉద్దేశంతో పలువురు ఉంటున్నారు. దీని వల్ల చనిపోయిన వారి పేర్లు భూముల రికార్డుల్లో అలాగే ఉండిపోతున్నాయి. దీంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

**ప్రభుత్వ అంచనా..** గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో మరణ ధృవీకరణ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. యజమాని మరణించిన అనంతరం వచ్చిన ఆస్తులను వారసులు భాగాలుగా చేసుకుని లిఖితపూర్వకంగా ఏకాభిప్రాయంతో వస్తే.. గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో పని చేసే డిజిటల్ అసిస్టెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తారు. సచివాలయాల్లో.. అది కూడా నామమాత్రపు ఫీజులతో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వారసులు ముందుకు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తుంది.




సీఎంచంద్రబాబు సమీక్ష..ఇక రిజిస్ట్రేషన్ చేయడం వల్ల భూముల రికార్డుల్లో వివరాలు నమోదు ఆటోమేటిగ్గా జరుగుతుంది. ఆ వెంటనే ఈ పాస్ బుక్ జారీ అవుతుంది. ఆ క్రమంలో వారసుల వద్ద నుంచి ఈ కేవైసీ సైతం తీసుకుంటారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించి.. ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ నుంచి ఈ విధానం అమలుపై మార్గదర్శకాలు రానున్నాయి. అందుకోసం రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ చర్యలు తీసుకుంటుంది. అందుకోసం రెండు, మూడు మాసాల సమయం పట్టనుందని తెలుస్తోంది.

**వైసీపీ పాలనలో గందరగోళం..** గత వైసీపీ ప్రభుత్వ పాలనలో గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో అనాలోచితంగా ప్రవేశపెట్టిన దస్తావేజుల రిజిస్ట్రేషన్ గందరగోళానికి దారితీసింది. కానీ ప్రస్తుతం వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ చేస్తారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరగనుంది. అందుకోసం డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తుందని తెలుస్తుంది.

# శివరాజ్ సింగ్‌తో అచ్చన్న భేటీ

**వ్యవసాయాభివృద్ధికి ఆదుకోవాలని వినతి**
**గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో దెబ్బతిన్నామని వెల్లడి**
**జగన్ పరామర్శల పేర శాంతిభద్రతలకు విఘాతం**
**మీడియాతో అచ్చన్నాయుడు ఆరోపణలు**

న్యూఢిల్లీ,జూలై7(శ్రీచక్ర) :గత వైకాపా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పట్టించుకోలేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కేంద్ర పథకాలను సైతం గాలికి వదిలేసిందన్నారు. సోమవారం దిల్లీలో పర్యటించిన ఆయన.. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ- అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కేంద్రం నుంచి సహకారం కావాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో దాదాపుగా 64 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అందుకు ప్రభుత్వాలు ఈ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. కానీ, గత వైకాపా ప్రభుత్వం మాత్రం వ్యవసాయరంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమాలను కూడా వినియోగించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైంది. మళ్లీ దానిని గాడిన పెట్టాలంటే కేంద్రం సహకరించాలని కోరినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు- ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్ వెళ్తున్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు-




ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు సన్నాహాకాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచా నికి నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు.

# అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్ ఉత్తర్వులు జారీ



అమరావతి, జులై 7: అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 23ను ఐటీ ఎలక్ట్రనిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని ఈరోజు (సోమవారం) జారీ చేశారు. జూన్ 30న విజయవాడలో 'అమరావతి క్వాంటం వ్యాలీ వర్క్‌షాప్'ను నిర్వహించినట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి కొత్త టెక్నాలజీని సమన్వయంతో పనిచేసే దిశగా చర్చలు జరిగాయన్నారు.అమరావతిని గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో 'అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్'ను జూన్ 30న ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ డిక్లరేషన్‌పై నేడు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వుల ద్వారా క్వాంటం పరిశోధన, ఆవిష్కరణ, ప్రతిభ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనునట్టు వెల్లడించారు. దేశంలోనే అతి పెద్ద క్వాంటం బెడ్‌గా క్యూ - చిప్ - ఇన్‌ను వచ్చే 12 నెలల్లో అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2035 నాటికి ప్రపంచ క్వాంటం కేంద్రంగా అమరావతి అభివృద్ధే లక్ష్యమని ఉత్తర్వుల్లో తెలిపారు. 2026లో ప్రారంభం అయ్యే అమరావతి క్వాంటం అకాడమీ ద్వారా శిక్షణ, ఫెలోషిప్‌లు అందజేయవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# శ్రీవారి భక్తులకు ఇకపై పుస్తక ప్రసాదం

**మతమార్పిడులు అరికట్టేందుకు టీటీడీ సరికొత్త వ్యూహం**
**దళితవాడల్లో విస్తృతంగా చేతి పుస్తకాల పంపిణీ**
**వైకుంఠం కంపార్ట్మెంట్లలోనూ నిరంతరం భక్తులకు పుస్తకాల వితరణ**
**టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు వెల్లడి**

తిరుమల జూలై 7(శ్రీచక్ర) మాయావి న్యూస్ః దేశవ్యాప్తంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వైభవాన్ని సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యేలా చిన్న సైజులో చేతి పుస్తకాల రూపంలో ముద్రించి ప్రజలకు పంపిణీ చేయడం ద్వారా ధార్మిక ప్రచారాన్ని ముమ్మరం చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. విపరీతంగా పెరిగిపోతున్న మతమార్పిడులను అరికట్టేందుకు సరికొత్త వ్యూహంతో హిందూ ధర్మ ప్రచారాన్ని సామాన్య ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు సంకల్పించింది. శ్రీ వెంకటేశ్వర వైభవం, విష్ణు సహస్రనామం, వెంకటేశ్వర సుప్రభాతం, భజగోవిందం, లలితా సహస్రనామం, శివ స్తోత్రం, భగవద్గీత, మహనీయుల చరిత్ర, తదితర హిందూ దేవుళ్లకు సంబంధించిన పురాణాలు తదితర అంశాలతో సంబంధించిన ధార్మిక పుస్తకాలను ముద్రించి వాటిని దేశవ్యాప్తంగా రాష్ట్రంలో దళితవాడల్లో ఉచితంగా అందరికీ పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు టిటిడి ధర్మకర్తల మండలి చైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు. టీటీడీకి చెందిన హిందూ ధర్మ ప్రచార పరిషత్ విభాగం ద్వారా ఈ ధార్మిక చేతి పుస్తకాలను చిన్న సైజులో భక్తులకు సౌకర్యవంతంగా ముద్రించి



దేశవ్యాప్తంగా పంపిణీ చేయడం కాకుండా తిరుమల తిరుపతిలలో కూడా భక్తులకు శ్రీవారి పుస్తక ప్రసాదంగా అందజేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. తిరుమలలో శ్రీవారికి దర్శనం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లలో వేచి ఉండే భక్తులకు ఇలాంటి ధార్మిక చేతి పుస్తకాలను అందజేయడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని వాటిని పూర్తిగా అధ్యయనం చేసి భక్తుల్లో ఆధ్యాత్మికత పెంచేందుకు దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందుకు టీటీడీ నిధులను ఏమాత్రం వినియోగించే అవసరం లేకుండా కోట్లాది పుస్తకాలను ముద్రించేందుకు అందుకే ఖర్చును భరించేందుకు అనేకమంది దాతలు ముందుకు వచ్చారని వారి సహకారంతో ఈ హ్యాండ్ బుక్స్ ముద్రించి ధర్మ ప్రచార పరిషత్ ద్వారా అన్ని ప్రాంతాలకు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు టిటిడి చైర్మన్ బిఆర్. నాయుడు వివరించారు.

# రెవెన్యూ, రీసర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి:జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

నంద్యాల జులై 07(శ్రీచక్ర) –ప్రజా అర్జీల పరిష్కారంలో నాణ్యతను పెంచి అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారంలో అధికారులు మెరుగైన దృష్టి సారించాలన్నారు. జిల్లాలో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఎక్కువ శాతం ఫిర్యాదులు రావడం జరుగుతుందని అందుకు ఆర్డీఓలు, తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.ముఖ్యంగా ఆర్డీఓలు ప్రతి రోజూ తహశీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించేలా చూడాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుంది కాబట్టి వాటి పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రజా పరిష్కార వేదికకు వచ్చే విభిన్న ప్రతిభావంతుల కోసం 3 సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 221 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం జూలై 08 2025

# సంపాదకీయం

## బ్యూటీ ఫుల్ బిల్ ఎవరికి లాభం...ఎవరికి నష్టం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతో ఇంట్రెస్ట్ గా తీసుకొచ్చిన వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ తో ఎవరికి లాభం.. ఎవరికి నష్టం అన్న చర్చలు జరుగుతున్నాయి. ఆహా ఓహో అని వైట్ హౌజ్, ట్రంప్, రిపబ్లికన్లు ప్రచారాలు పెంచారు. అదే సమయంలో ధనవంతులకే లాభం చేసి పేద అమెరికన్ల పొట్టకొట్టేలా ఉందని రిపబ్లికన్లు కార్నర్ చేస్తున్నారు940 పేజీల బిల్లు అమెరికాలో పెద్ద చర్చకే దారి తీసింది. ప్రభుత్వ వ్యయాన్ని తీవ్రంగా తగ్గించడం, వలస చట్టాలను అమలు చేయడానికి కావాల్సిన కఠినమైన కొత్త విధానాలకు నిధులు సమకూర్చడం, పలు పన్ను కోతలను శాశ్వతం చేయడం వంటివి ఈ చట్టంలో ఉన్నాయి. అమెరికా రాజకీయాల్లో, ఇటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉండడంతో ఈ బిల్లు అందరి అటెన్షన్ కు కారణమైంది.. 2017లో అమలైన పన్ను కోతలను శాశ్వతం చేయడం ద్వారా, ఈ బిల్లు అమెరికన్లకు సంవత్సరానికి సగటున 2,900 డాలర్లు ఆదా చేస్తుందని ట్యాక్స్ పాలసీ సెంటర్ అంచనా వేసింది. మధ్యతరగతి, అధిక ఆదాయం గల వ్యక్తులు అంటే ఏటా 30 వేల డాలర్ల నుంచి 80 వేల డాలర్లు సంపాదించేవారికి 15% ట్యాక్స్ తగ్గింపును పొందుతారు. ఇది వారి టేక్ హోమ్ పే ని ఏడాదికి 10 వేల డాలర్ల నుంచి 13 వేల డాలర్లకు పెంచనుంది. అధిక ఆదాయం ఉన్న వారు, అలాగే వారసత్వ ఆస్తులు ఉన్నవారు భారీగా ట్యాక్స్ రాయితీలు పొందుతారు. అటు మధ్యతరగతి కుటుంబాలు ట్యాక్స్ రిలీఫ్ ద్వారా రిలీఫ్ పొందుతాయి. ముఖ్యంగా పిల్లలు ఉన్నవారు. ఇక ఏటా 9 లక్షలకు పైగా డాలర్లు సంపాదించే వారికీ బెనిఫిట్స్ ఇచ్చారు ట్రంప్. కార్పొరేట్ కంపెనీలకు లాభం జరగనుంది. ఓవర్‌టైమ్‌పై 12,500 డాలర్లకు నో ట్యాక్స్ కట్. టిప్స్ లేదా ఓవర్‌టైమ్ ద్వారా సంపాదించే ఆదాయంపై 2028 వరకు ట్యాక్స్ రాయితీ ఉంటుంది. దీనివల్ల ఈ వర్గాల వారు సంవత్సరానికి 1,300 నుంచి 2 వేల డాలర్లు ఆదా చేయవచ్చు. టిప్స్‌పై 25 వేల డాలర్లు, ఓవర్‌టైమ్‌పై 12 వేల 500 డాలర్ల దాకా సంపాదించే వారికి ట్యాక్స్ డిడక్షన్ బెనిఫిట్. 65 ఏళ్లు పైబడిన వారికి అదనపు 4,000-6,000 డాలర్ల స్టాండర్డ్ డిడక్షన్ లభిస్తుంది. 88% సీనియర్స్‌కు ట్యాక్స్ రహిత బెనిఫిట్స్ అందిస్తుంది. అటు అమెరికన్ తయారీ కంపెనీలు, అలాగే చిన్న వ్యాపారాలకు 100 శాతం ఎక్స్‌పెన్సింగ్ అలాగే ట్యాక్స్ రాయితీలు ఈ బ్యూటిఫుల్ బిల్లుతో లభిస్తాయి. దీనివల్ల వారు ఎక్కువ ఉద్యోగాలను సృష్టించవచ్చు. వ్యాపార విస్తరణకు మేలు, అలాగే దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. 20 లక్షల రైతు కుటుంబాలకు మేలు. ఎస్టేట్ ట్యాక్స్ ఎక్సెంప్షన్ రెట్టింపు కావడం వల్ల 20 లక్షల రైతు కుటుంబాలు తమ ఆస్తులను వారసత్వంగా ఇవ్వడంలో ట్యాక్స్ భారం నుండి రక్షణ పొందుతారు. దీంతో అమెరికన్ రైతులకు ఆర్థిక స్థిరత్వం లభిస్తుంది. అమెరికన్ తయారీ కార్లపై ఆటో లోన్ ఇంట్రెస్ట్ డిడక్షన్ ఇచ్చారు. దీంతో అమెరికన్ కార్ల కొనుగోలును ప్రోత్సహిస్తుంది. దేశీయ ఆటోమొబైల్ రంగానికి బూస్ట్ ఇచ్చేలా బిల్లులో ప్రస్తావించారు. అటు సైనిక రంగంలో ఆధునీకరణ, జాతీయ భద్రత, ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ఉద్యోగ సృష్టి, మౌలిక సదుపాయాల వృద్ధి కోసం బెనిఫిట్స్ కల్పించారు.డ్రగ్ ట్రాఫికింగ్ నిరోధానికి, ఆర్కిటిక్‌లో జాతీయ భద్రత, సముద్ర రవాణా రంగంలో బలోపేతం అయ్యేలా బిల్లులో ప్రోత్సహించారు. ఏవియేషన్ రంగంలో సామర్థ్యం, భద్రత పెంచడానికి చర్యలు తీసుకున్నారు. చారిటబుల్ డొనేషన్స్‌ను ప్రోత్సహించేలా బిల్లు ఉంది. ఇది నాన్-ప్రాఫిట్ సంస్థలకు ఫండింగ్ పెంచబోతోంది. న్యూక్లియర్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు, వృద్ధికి ప్రోత్సాహం కల్పించారు. విద్యార్థుల లోన్లనూ టార్గెట్ చేసిన ట్రంప్. ఇక ఈ బ్యూటిఫుల్ ట్యాక్స్ బిల్లుతో ఎవరికి నష్టమో ఇప్పుడు చూద్దాం. తక్కువ ఆదాయం ఉన్న వారిపై ట్రంప్ గట్టి దెబ్బే కొట్టాడు. సంవత్సరానికి 17 వేల డాలర్ల కంటే తక్కువ సంపాదించే వారికి మెడికేడ్, ఆహార కోతల వల్ల సగటున 1,600 డాలర్ల నుంచి 22 వేల డాలర్లు నష్టపోవచ్చంటున్నారు. అసలు బెనిఫిట్ చేయాల్సిందే పేద అమెరికన్లకు. కానీ ట్రంప్ మాత్రం ఎందుకో పేద అమెరికన్ల పొట్టగొట్టాడంటున్నారు అక్కడి డెమొక్రాట్లు, సామాజిక సంస్థలు. అలాగే విద్యార్థుల లోన్లనూ టార్గెట్ చేశారు. స్టూడెంట్స్, అలాగే వర్శిటీలకు నష్టం. క్లీన్ ఎనర్జీ రంగానికి ట్యాక్స్ క్రెడిట్స్ మైనస్. అటు క్లీన్ ఎనర్జీ రంగానికి ట్యాక్స్ క్రెడిట్స్ మైనస్ చేశారు. దీంతో సోలార్, విండ్, ఎలక్ట్రిక్ వెహికల్ రంగాలకు షాకింగ్ గా మారింది. ఈ బిల్లు స్పేస్ బేస్డ్ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్ ? గోల్డెన్ డోమ్ కోసం ఫండింగ్‌ను కేటాయించినప్పటికీ, అంతరిక్ష రంగంలో ప్రైవేట్ కంపెనీలకు అంటే జెఫ్ బెజోస్ సహా మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ వంటి వాటికి నేరుగా ట్యాక్స్ ఇన్సెంటివ్స్ లేదా ఫండింగ్ పై స్పష్టత ఇవ్వలేదు. ఎలాన్ మస్క్ ఈ బిల్లును విమర్శించడానికి ప్రధాన కారణాల్లో ఇదీ ఒకటి. అటు వలసదారులకు వీసా ఫీజుల్ని పెంచారు. చాలా సబ్సిడీల నుండి ఇమ్మిగ్రెంట్స్‌ను మినహాయించేశారు. దీంతో అమెరికాలో చట్టబద్ధంగా ఉన్న వలసదారులు చాలా నష్టపోతారు. సో ఈ బిల్లు వల్ల ఫెడరల్ డెఫిసిట్ వి3.3-వి3.8 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని, దీనివల్ల భవిష్యత్ తరాలపై రుణ భారం పెరుగుతుందంటున్నారు. సో ఈ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ట్రంప్ ఉత్సాహంగా తీసుకొచ్చినా లాభ నష్టాలపై ఇంకా ఆందోళన తొలగడం లేదు. అమెరికా నుంచి ఇండియాకు డబ్బులు పంపడానికి లిమిట్ పెట్టారా.. వచ్చే ఏడాది జనవరి 1 నుంచే ఔఖీఎల నెత్తిపై ట్రంప్ పెద్దబాంబే పెట్టాడు. 2026 జనవరి 1 నుంచి అమెరికా నుంచి భారత్‌కు పంపే క్యాష్ ఆధారిత ట్రాన్స్ ఫర్స్ పై 1% పన్ను విధించారు. తరచూ ఇండియాకు డబ్బు పంపే వారికి భారమే. క్యాష్, మనీ ఆర్డర్, చెక్కుల రూపంలో పంపేవాటికి ఇది వర్తిస్తుంది. మొదట ఇది 5%గా ప్రతిపాదించారు. తర్వాత 3.5%కి తగ్గించి చివరకు ఒత్తిళ్లతో 1 శాతంగా డిసైడ్ చేశాడు ట్రంప్.

## ఎమ్మిగనూరులో యూరియా దొరకడం లేదంటూ అన్నదాతల ఆందోళన

**ఫెర్టిలైజర్ షాప్ యజమానులు యూరియా కొరతను సృష్టిస్తున్నారని అన్నదాతల ఆందోళన, యూరియాను బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్న ఫెర్టిలైజర్ షాప్ యజమానులపై చర్యలేవి, అన్నదాతల సమస్యలను పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు,**






ఎమ్మిగనూరు ,జులై, 7 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని యూరియా కొరతను సృష్టిస్తున్నారని అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యూరియా ఫెర్టిలైజర్ షాప్ గోడౌన్లలో భారీగా నిలువలు ఉన్నప్పటికీ గాను మా దగ్గర యూరియా లేదంటూ ఫెర్టిలైజర్స్ షాప్ యజమానులు అన్నదాతలకు తెగేసి చెబుతున్నారు. అన్నదాతలకు యూరియా కావాలంటే ఒక బ్యాగు యూరియా తీసుకుంటే దానికి ఏవేవో మందులను లింకులు కట్టి ఇస్తున్నారని అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫెర్టిలైజర్ షాప్ యజమానుల దగ్గర యూరియా ఉన్నప్పటికీ గాను కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్న ఫర్టిలైజర్ షాప్ దుకాణాలను సీజ్ చేసి, ఫెర్టిలైజర షాప్ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు అన్నదాతలు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకొని బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అన్నదాతలకు యూరియాను విక్రయిస్తున్న కొందరు ఫెర్టిలైజర్ షాప్ యజమానులపై కఠిన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసులు నమోదు చేసి, అటువంటి ఫెర్టిలైజర్ షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు,రైతు కూలి సంఘం నాయకులు కోరుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వమే రైతుల పంటలకు సరిపడే యూరియాను ఆర్బికే,సొసైటీల ద్వారా ప్రభుత్?ళి7:06 ఖఢ, 7/7/20258 +91 97038 60909: ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలకే ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నదాతలకు సప్లయ్ చేయాలనీ అన్నదాతలు, ఏపీ రైతు సంఘం( ఏఐకేఎస్ )ఆధ్వర్యంలో వ్యవసాయ కార్యాలయం ముందుధర్నా నిర్వహించారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.

## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం" కార్యక్రమంలో 15 అర్జీల స్వీకరణ.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలి:- జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ,**





భీమవరం జూలై 7 (శ్రీచక్ర )ప్రజా ఫిర్యాదులు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మరల మరల అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి , పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ గారు స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి శాశ్వత పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 15 అర్జీలను ఎస్పీ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## సుమారు 31 లక్షల రూపాయల విలువగల 208 దొంగిలించబడిన లేదా చేజార్చుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి బాధితులకు అందజేసిన పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,,

**మీరు ఇంటి వద్దనే కూర్చొని 9154966503 వాట్సాప్ నెంబర్ కి "ఊతి.." లేదా "ఊవశ్రీజూ.." అని మెసేజ్ చేసి, వచ్చిన లింక్ ద్వారా ఆన్లైన్ లో మొబైల్ ఫోన్ కు సంబంధించిన వివరాలు నింపితే చాలు పోగొట్టుకున్న మీ మొబైల్ ని రికవరీ చేసి మీకు అందిస్తాం...×మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ సేవలను వినియోగించుకోవాలి...×:- జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి ,.**





భీమవరం జులై 7( శ్రీచక్ర )పశ్చిమగోదావరి జిల్లాలో చోరీకిగురైన లేక పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల 10 వ.విడత సెల్ ఫోన్స్ రికవరీ మరియు పంపిణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , చేతుల మీదుగా 208 మొబైల్ ఫోన్లను సంబంధిత యజమానులకు అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....... మొబైల్ ఫోన్ చేజార్చుకోవడమో, దొంగిలించబడడమో, ప్రయాణాలలో మర్చిపోవడమో జరిగినప్పుడు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మొబైల్ నెంబరు "9154966503" కు వాట్సాప్ లో "ఊతి.." అని మెసేజ్ చేసి, వచ్చిన లింక్ ద్వారా ఆన్లైన్ లో వివరాలు నింపడం ద్వారా జిల్లా ప్రజలు కనీసం పోలీసు స్టేషన్ కి కూడా వెళ్లకుండా చోరీకి గురైన లేక పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తక్షణమే తిరిగి పొందుటకు అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , తెలియజే శారు. ఈ విధానము ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉ



ంటుంది. దీనిని ప్రజలు సద్వినియోగం పరుచుకొని పోగొట్టుకున్న మొబైల్స్ ను తిరిగి పొందవచ్చు. ఎవరికైనా దొరికిన సెల్ ఫోన్ లను సొంతానికి వాడుకోవడం కాని మరియు గుర్తు తెలియని వ్యక్తులు ద్వారా బిల్లులు లేని సెల్ ఫోన్ లను కొనడం కాని చేయకూడదు. మీకు దొరికిన సెల్ ఫోన్ లను దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ కి అందజేయాలని తెలియజేశారు. దొంగతనం చేయలేదు కదా అని ఉపయోగిస్తే తద్వారా కేసులలో చిక్కుకోవాల్సి వస్తుందని తెలిపారు. పదవ విడతలో భాగంగా 208 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించడంలో కృషి చేసిన మొబైల్ ఫోన్ ట్రాకింగ్ బృంద సభ్యులగు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మదున్నిషా , ఎస్ఐ నాగేశ్వర రావు వారి సిబ్బంది ఏఎస్ఐ -1404 డి.రత్నారెడ్డి, హెచ్ సి,-413 వి.జి.ఎస్ . కుమార్, హెచ్ సి - 730, బి.శ్రీనివాస్, హెచ్ సి -1823, కె.వెంకటేశ్వరరావు, డబ్ల్యూహెచ్సి -1998 పి.లక్ష్మికుమారి, పి సి -1165 కె.పాపారావు, పి సి -1155 కె.ప్రసాద్ బాబు, పి సి -1213 ఎస్.భాస్కర్, పి సి -853 ఎం.వి.డి.ప్రసాద్, పి సి 433 ఎం.అనిల్ కుమార్, పి సి -1482, కె.అబ్బాస్, కె.శాంతి ల ను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ప్రత్యేకంగా అభినందించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వరరావు , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మదున్నిషా ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## యూరియా ఎరువులపై అపోహలు వద్దు - వ్యవసాయ అధికారి జీరాగణేష్




మంత్రాలయం , జూలై 7, (శ్రీచక్ర) : యూరియా ఎరువులపై రైతులు ఎలాంటి అపోహలు చెందవద్దని రైతు సేవ కేంద్రాలలో యూరియా పుష్కలంగా ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రాలయం మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో ఉన్న ఉరుకుంద ఈరన్న , వైభవ్ ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూరియా ను రైతులకు ఎమ్మార్పీ ధరలకు మించకుండ అమ్మాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . రైతులకు యూరియా పై ఎలాంటి అపోహాలు వద్దని ,రైతు సేవ కేంద్రాల్లో యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మాధవరం గ్రామంలో ఉన్న రైతు సేవ కేంద్రంలో రైతులు యూరియా ఎరువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు , రైతులు పాల్గొన్నారు.


## శ్రీ మఠంకు రూ. 1.12 లక్షల విలువ గల వెండి విరాళం



మంత్రాలయం, జూలై 7(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంకు వినుకొండ కు చెందిన ఎం. ఆంజనేయులు అనే భక్తుడు సోమవారం రూ. 1లక్ష, 12వేలు విలువ చేసే వెండిని విరాళంగా అందినట్లు శ్రీ మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు తెలిపారు. ఆయనకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు అందించారన్నారు.

## పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

**-సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి.. టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి**



మంత్రాలయం , జూలై 7,(శ్రీచక్ర) : పేదల సంక్షేమవే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్ . రాఘవేంద్రరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని వగరూర్ గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్నికి ఆయనముఖ్యఅతిథులుగాహాజరయ్యారు. అనంతరంకల్లుదేవకుంట సహాకార సంఘం చైర్మన్ బోయ రాఘమ్మ తో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదాఅని ప్రజలునుఅడిగితెలుసుకొని,కరపత్రాలు అందజేశారు. అంతకు ముందు గ్రామానికి చేరుకున్న రాఘవేంద్ర రెడ్డి కు వగరూర్ టీడీపీ నాయకులు పవన్ కుమార్ , వీరారెడ్డి,గోపాల్, లింగప్ప ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు సంక్షేమ ఫలాలు అందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు చావిడి వెంకటేష్,మాలపల్లిఆర్ లక్ష్మన్న, చంద్ర,పవన్‌కుమార్ వగరూర్ టీడీపీముఖ్య నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఆనంద నిలయం హాస్టల్స్ ను తనిఖీ చేసిన న్యాయమూర్తి

కర్నూల్ లీగల్, జులై 7 (శ్రీ చక్ర): కర్నూలు లోని కలెక్టరేట్ ఆవరణలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఆనంద నిలయం హాస్టల్స్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి సోమవారం తనిఖీ చేశారు. హాస్టల్స్ లోని సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి న్యాయమూర్తి తెలుసుకొన్నారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనివేళతామని అన్నారు. హాస్టల్ వార్డెన్స్ సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సూది రెడ్డి పల్లె హత్య కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్టు

## నేరానికి ఉపయోగించిన కత్తులు , బైకులు స్వాధీనం కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్



కర్నూలు, జూలై 7 (శ్రీచక్ర): సూదిరెడ్డి పల్లె గ్రామములో ఈ నెల 1వ తేదీన రాత్రి సుమారు 7.45 నిమిషాలకు కురువ శేషన్న అనే వ్యక్తి తనకూతురు శకుంతల ఇంటిలోని బెడ్ రూమ్ లో పడుకొని ఉండగా, అదే గ్రామానికి చెందిన పరుశురాముడు, అతని మిగిలిన ముగ్గురు అన్నతమ్ములు కలిసి ఇంటిలోనికి అక్రమంగా ప్రవేశించి ఫిర్యాదు తండ్రి పడుకొని ఉండగా, పై నలుగురు వ్యక్తులు కురువ శేషన్నను చంపాలనే ఉద్దేశ్యంతో అతనిపై దాడి చేయగా, ఆ దాడిలో అతడు చనిపోగా, అతని యొక్క కుడి కాలును (మోకాలు క్రింది భాగామును) వేరు చేసి బైక్ లో తీసుకొని వెళ్ళినారనే దానిపై చనిపోయిన శేషన్న కూతురు శకుంతల ఫిర్యాదు మేరకు కర్నూల్ తాలూకా పోలీసులు నమోదు చేసినారు. ముద్దాయిల కోసం కర్నూల్ డి. ఎస్. పి ఆధ్వర్యంలో, కర్నూల్ తాలూకా సిఐ శ్రీధర్, సి ఎస్ ఐ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బందిని బృందాలుగా నియమించి గాలింపు చర్యలను చేపట్టడం జరిగింది. తదుపరి రాబడిన సమాచారం మేరకు తాలూకా సిఐ , 06.వ తేదీన సాయంత్రం 5.00 గంటల కాలమప్పుడు వెంగన్న బావి దగ్గరలో గల శివాలయం వెనుక వైపు కురువ పరుశరాముడు, వయస్సు 29 సం రాలు, తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 1- సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా. 2.కురువ విజయ కుమార్ ఏ కుమార్, వయస్సు 34 సం రాలు, తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 1-2, సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా, 3.కురువ గోవిందు ఏ చౌదరి, వయస్సు 37 సం రాలు, తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 2-105,సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా. 4.కురువ బీసన్న, వయస్సు 49 సం రాలు తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 1-1, సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా. అను పై తెలిపిన ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి దగ్గర నుండి నేరానికి ఉపయోగించిన కత్తులను మరియు మోటార్ సైకల్ ను స్వాదినము చేసుకున్నారు. కేసులను సత్వరం ఛేదించిన కర్నూల్ సబ్ డివిజన్ డి. ఎస్.పి, జె. బాబు ప్రసాద్ ని మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించినారు.

# ఎమ్మార్పీఎస్ జెండా అణగారిన వర్గాలకు అండ!

## వెల్దుర్తి మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



వెల్దుర్తి జులై 7( శ్రీ చక్ర): వెల్దుర్తి పట్టణ కేంద్రమైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలోని ఎమ్మార్పీఎస్ జెండా గత 31 సంవత్సరాల నుండి అణగారిన వర్గాలకు అండగా నిలబడిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాయకంటి గిడ్డయ్య మాదిగ మరియు మసపోగు బజారు మాదిగ పేర్కొన్నారు. పార్టీ అధినేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వెల్దుర్తి పట్టణంలో 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంను పట్టణంలో 15వ వార్డులోని నీలా ట్యాంకు దగ్గర ఎమ్మార్పీఎస్ జజెండాలన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఆవిర్భవించిన మాదిగ దండోరా... సమాజంలో అన్ని వర్గాలకు మానవతా దండోరగా నిలబడిందని చిన్నపిల్లల గుండె ఆపరేషన్ల ఉద్యమమే ఆరోగ్యశ్రీగా మారడానికి ఎమ్మార్పీఎస్ కారణమైందని ప్రపంచంలోనే సమాజం మెచ్చే వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్ల పెంపు కోసం ఎమ్మార్పీఎస్ కీలకపాత్ర పోషించిందన్నారు .2018లో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసినప్పుడు చట్టం పరిరక్షణ కోసం ఎమ్మార్పీఎస్ దేశవ్యాప్తంగా ఉ ద్యమాన్ని శ్రీకారం చుట్టిన ఘనత కృష్ణ మాది కే దక్కిందని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలలో మాదిగలకు రాజకీయ గుర్తింపు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావంతోనే ప్రారంభమైందన్నారు. కృష్ణ మాదిగ కు మాదిగ జాతి రుణపడి ఉంటుందన్నారు. కృష్ణ మాదిగ నేతృత్వంలో సామాజిక ఉద్యమాలకు, రాజ్యాధికారం దిశగా పయనించేం దుకు మాదిగలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందిఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసిఐజయ్య మాదిగ నాయకంటి గిడ్డయ్య మాదిగమాసపోగు బజారు మాదిగ జగ్గుల బజారు మాదిగ, నాయకంటి సుధాకర్ మాదిగ ,మాసాపోగు బాలరాజు ,మాదిగ నాయకంటి సూర్యచంద్ర ,మాదిగరాంబాబు మాదిగ నరేష్ ,మాదిగ కిరణ్ మాదిగ సతీష్ మాదిగ, వెంకటేష్ మాదిగ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, జూలై 7 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 85 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదు ల్లో కొన్ని పిఎమ్ కిసాన్ పేరుతో ఏపీకే ఫైలు నా మొబైల్ కి రావడంతో తెలియక నేను దానిని క్లిక్ చేశాను. నాకు తెలియకుండా నా మొబైల్ నెంబర్ ఉన్న గ్రూపులలోకి కూడా ఏపీకే ఫైలు వెళ్ళింది. తర్వాత నా ఎస్ బి ఐ ఖాతా నుండి రూ. 1 లక్ష 96 వేలు పోయాయని న్యాయం చేయాలని కర్నూలు , కల్లూరు మండలం కు చెందిన బాధితుడు ఫిర్యాదు చేశారు. కర్నూలులోని ఎదో ఒక స్కూల్ లో బయోలజి టీచర్ ఉ ద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలుకు చెందిన లక్ష్మమయ్య రూ. 6 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , తిలక్ నగర్ కు చెందిన యువరాజు ఫిర్యాదు చేశారు. బెంగుళూరు ఆరిజనో ఇన్ఫో టెక్నాలజీ లో సాఫ్ట్ వేర్ ఉ ద్యోగం ఇప్పిస్తామని చెప్పి అనంతపురంకు చెందిన బాబు మాకు శిక్షణ ఇప్పించి, ప్రాజెక్ట్ వర్క్ పేరుతో రూ. 2 లక్షలు తీసుకొని, వర్క్ ఫ్రమ్ హోమ్ పేరుతో 6 నెలలపాటు పని చేయించుకుని ఒక నెల మాత్రమే జీతం డబ్బులు ఇచ్చి మోసం చేశారని కర్నూలు, ముజఫర్ నగర్ కు చెందిన అభిలాష్ ఫిర్యాదు చేశారు. వడ్డేగేరి కి చెందిన ఖాజా ఖాన్ గ్లాస్ వర్క్ పని చేస్తున్నాడు. ఇన్ స్ట్రా గ్రామ్ లో నా భర్త పేరుతో ఫేక్ ఐడి సృష్టించి ప్రముఖులను దుర్భాషలాడుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని న్యాయం చేయాలని కర్నూలు కు చెందిన ఫసియా ఫిర్యాదు చేశారు. ఒక ఎకర 20 సెంట్ల నా పొలాన్ని జిల్లా సర్వేయర్ కొలతలు వేసినా కూడా ఉ గాది జయన్న దౌర్జన్యంగా నా పొలాన్ని ఆక్రమించుకున్నారని కర్నూలు, ప్యాలకుర్తి కు చెందిన పెరుగు నగేష్ ఫిర్యాదు చేశారు. నంద్యాల , ఆటో నగర్ కు చెందిన కుర్వ ఈరన్న ధరణి ఆటో గ్యారేజిలో పని చేస్తూ మా శక్తి మాన్ ట్రాక్టర్ ఇంజిన్ కు నెలకు రూ. 20 వేలు బాడుగకు ఇస్తానని తీసుకెళ్ళి 8 నెలలు అయిన కూడా ట్రాక్టర్ తో పాటు ఎక్కడికి వెళ్ళి పోయాడో ఇంతవరకు తెలియదని , ఫైనాన్స్ ఆఫీసు వాళ్ళు కంతులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని ఆదోని, ఇస్వి గ్రామానికి చెందిన రామాంజినేయులు, మల్లప్ప లు ఫిర్యాదు చేశారు. నకిలి డెత్ సర్టిఫికెట్లు సృష్టించి , దొంగ రిజిస్ట్రేషన్ తో ఆస్తి మొత్తాన్ని కాజేయడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, కుమ్మరి స్ట్రీట్ కు చెందిన రాకేష్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సీఐలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

**రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించండి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, జూలై 07 (శ్రీచక్ర): ప్రజల సమస్యలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ ద్వారా సమస్యల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు తీసుకుంటున్నారన్నారు.. ఇందుకు సంబంధించి కొన్ని మండలాల నుంచి ప్రజలు ఫిర్యాదులు చేశారన్నారు. ప్రజల నుండి సానుకూల స్పందన ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకుని సరిదిద్దుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రజలతో బాగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 22, పత్తికొండ ఆర్డీఓ వద్ద 19, కర్నూలు ఆర్డీఓ వద్ద 15, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 15 రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రీ సర్వే కు సంబంధించి కర్నూలు సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే వద్ద రీ ఓపెన్ కేసులు అత్యధికంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని సర్వే శాఖ ఏడి ని ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, పత్తికొండ ఆర్డీఓ వద్ద 5, కర్నూలు ఆర్డీఓ వద్ద 3, ,కలెక్టరేట్ ఏవో వద్ద 3, ఉద్యాన శాఖ, సర్వే ఏడి, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డీపీఓ ల వద్ద ఒక్కొక్క అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారురానున్న 10 రోజుల్లో బిఎల్ఓలను అపాయింట్మెంట్ చేసే విధంగా చర్యలు చేపట్టండి. బిఎల్ఓ లు చాలా మంది బదిలీలు అయ్యారని, ఈసారి స్పెషల్ సమ్మరీ రివిజన్ ఉండదని , ఇంటెన్సివ్ రివిజన్ ఉంటుందని, రానున్న 10 రోజుల్లో ప్రతి పోలింగ్ బూత్ లో బిఎల్ఓ లను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్ఓ లను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు. ×జులై 7న పిజిఆర్ఎస్ లో వచ్చిన కొన్ని వినతులుదిన్నేదేవరపాడు గ్రామం,కల్లూరు మండలం లోని టిజివి కాలనీ యందు 500 కుటుంబాలు నివసిస్తున్నాయని వీరికి కేవలం 1000 లీటర్ల కెపాసిటీ గల నీళ్ల ట్యాంకు మాత్రమే ఉన్నదని ఈ నీరు సరిపోవడం లేదని కావున ఒక ఓవర్ హెడ్ ట్యాంక్ ఎక్కువ కెపాసిటీ గలది నిర్మించి సమస్యను తీర్చే వలసిందిగా మరియు ఈ కాలనీకి కేవలం సింగిల్ ఫేస్ పవర్ సప్లై మాత్రమే ఉన్నది అని దీని వలన మా దగ్గర ఉన్న టీవీలు, ఫ్రిడ్జ్ లు చెడిపోతున్నాయని కావున వెంటనే ఈ కాలనీకి త్రీఫేస్ పవర్ సప్లై ఏర్పాటు చేయవలసిందిగా దిన్నేదేవరపాడు టి జి వి కాలనీవాసులు కలెక్టర్ కు విజ్ఞాపన పత్రం అందజేశారు. కల్లూరు మండలం చెట్ల మల్లాపురం మరియు నాయకల్లు గ్రామాలకు చెందిన వాటర్ మెన్, షెడ్ మిత్ర వాచ్మెన్ ,గ్రీన్ అంబాసిడర్ లకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నాము , కారణం 2022 నుండి మా గ్రామాల ఖజానాకు స్టాంప్ డ్యూటీ సొమ్ములు జమ కావడం లేదు. కావున మా గ్రామానికి స్టాంపు డ్యూటీ వచ్చేలాగా చర్యలు తీసుకోవాల్సిందిగా వాచ్మెన్ లకు చెట్ల మల్లాపురం మరియు నాయకుల్లు గ్రామ సర్పంచులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. మంత్రాలయ మండలం మంచాల గ్రామం కు చెందిన 23 మంది మాదిగ కుటుంబాలకు సరైన నివాస స్థలంలు లేక అద్దె ఇండ్లలో మరియు ఒకే ఇంటిలో రెండు, మూ?డు కుటుంబాలు నివాసం ఉండటం, ఇరుక్కుని బతుకుతున్న పరిస్థి ఉంది . రోజువారి కూలి పై ఆదారపడి బ్రతికే మాకు గ్రామంలోని సర్వే.నెం. 251/2 ఉన్న 1 ఎకరా 98 సెంట్ల ప్రభుత్వ పోరం బోకు భూమి లో ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 3 సెంట్లు స్థలము మంజూరు చేయించి 23 కుటుంబచాలకు చెందిన మాదిగ కుటుంబాలు ఆత్మ గౌరవంగా బతికెందుకు అవకాశం కలిపించ వలసిందిగా సవినయంగా కోరుతున్నాము అంటూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి..

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా**
**-పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**
**-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న**




మంత్రాలయం, జూలై 7(శ్రీచక్ర) : రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల,వసతి దీవెన బకాయిలు రూ. 6400 కోట్లు విడుదల చేయాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి థామస్ డిమాండ్ చేశారు. సోమవారం మంత్రాలయం పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్ రామ్ గ్రహం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు, కూటమి ప్రభుత్వం విడుదల చేయాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగలం పాదయాత్రలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపే విద్యార్థుల కష్టాలు తీరుస్తాము విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంవత్సరం పరిపాలన బాగా జరిగిందని సంబరాలు చేసుకుంటున్నారు తప్ప విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకోలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కోశాధికారి, వీరేష్ దివాకర్ అరుణాచరి నవీన్ రాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 27 నుంచి కాణిపాక వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలు



కాణిపాకం, జూలై 07(శ్రీచక్ర)చిత్తూరు జిల్లా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు ఆగస్టు 27 నుంచి సెప్టెంబరు 16 వరకు 21 రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ పెంచల కిషోర్ ప్రకటించారు. ఆగస్టు 27న వినాయకచవితి, రాత్రి గ్రామోత్సవం, 28న ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంస వాహనం సేవలు నిర్వహించనున్నారు. సెప్టెంబరు 5న ధ్వజావరోహణం, వడాయత్తు ఉత్సవం, ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయిని ఈవో పెంచల కిషోర్ తెలిపారు.

# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వండి

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు




కర్నూలు, జూలై 7 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో పీజీఆర్ఎస్ నిర్వహించారు. అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అర్జీల్లో కొన్ని స్టాంటన్పురం ఏ టు జెడ్ ఫంక్షన్ హాలు వెనుక ప్రాంతంలో డ్రైనేజీ కాలువ నిర్మించాలని స్థానికుడు పవన్ కుమార్ కోరాడు. బాబా బృందావన్ నగర్ నందు తాగునీటి సరఫరా మెరుగుపరచాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని స్థానికులు కే.వి. క్రిష్ణరెడ్డి, టి.జయప్రకాశ్, తదితరులు విన్నవించారు.విఠల్ నగర్ సవరమ్మ గుడి వద్ద రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు పి.వెంకటేశ్వరావు, మద్దిలేటి, బాలాజీ, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ్ళల్లో వెలుగు చూడడమే బిజెపి లక్ష్యం: మండల అధ్యక్షులు శివాజీ




కాజులూరు, జూలై 7(శ్రీచక్ర) మధ్యతరగతికి చెందిన కుటుంబాలలో నిరుపేదలకు ఆనందాన్ని నింపి, వారి జీవితాన్ని సులభతరం చేయడం వారి కళ్ళల్లో ఆనందం చూడడమే బిజెపి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అన్నారు. ఈమేరకు సోమవారం భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 11సంవత్సరాల పరిపాలనపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జూన్ 5వ తేదీ నుండి ఆగస్టు 15తేదీ వరకు, జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండలం, మంజేరు గ్రామంలో మోడీ అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి వారికి వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపి వారి జీవితాన్ని సులభతరం చేయడం, బిజెపి ప్రభుత్వం యొక్క లక్ష్యమని అన్నారు, ?12. 75 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు, ప్రధానమంత్రి సూర్యఘర్ ద్వారా ప్రతి ఇంటిపై సౌరపలకలు ఏర్పాటు చేయుటకు, సబ్సిడీ ఇవ్వడం, ఇలాంటివన్నీ మధ్యతరగతి కుటుంబాలకు చేదోడు వాదోడుగా, వాళ్ళ ఆర్థిక అభివృద్ధికి ఆసరాగానిలుస్తాయని అన్నారు, ఈ పథకం ద్వారా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు గృహాలకు అందుతుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో, మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ, మోదీ11సంవత్సరాల కార్యక్రమ మండలకన్వీనర్, పోలిశెట్టి శ్రీనివాస్, మండల సోషల్ మీడియా కన్వీనర్ పుణ్యమంతుల నరేంద్ర, లోవ రాజు, బాలు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## అర్జీల పరిష్కారంలో అలసత్వం సహించబోం

**అధికారులకు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ హెచ్చరిక**
**అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలి**
**జాప్యం జరిగిన నాణ్యత లేకుండా చర్యలు తప్పవు**





రామచంద్రపురం, జూలై 7( శ్రీచక్ర)అర్జీల పరిష్కారంలో అలసత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను హెచ్చరించారు.సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 6 అర్జీలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందని ఎంతో ఆశతో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆశ్రయిస్తున్నారన్నారు. వారి నమ్మకానికి మరింత బలం చేకూర్చే విధంగా అర్జీదారుడు సంతృప్తి కొలమానంగా పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాల్సిందేనని, ఏమాత్రం అలసత్వం వహించినా సహించబోనని అధికారులను హెచ్చరించారు. మానవతా ధృక్పథంతో సానుకూలతతో సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలన్నారు. స్వీకరించిన అర్జీలకు సంబంధించి కిందిస్థాయి అధికారులు సిబ్బంది నుంచి స్పష్టమైన సమాచారం తీసుకొని సమస్యలను పరిష్కరించి ఆర్జీదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. అర్జీల పరిష్కారంపై ప్రతి వారం సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అర్జీల పరిష్కారంలో సరైన కారణం లేకుండా జాప్యం జరిగినా, నాణ్యత లేకున్నా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దేవరకొండ అఖిల, కార్యాలయం పరిపాల నాధికారీ బివిఎస్ భాస్క రరావు ,డివిజన్ స్థాయి అధికారులు డి ఎల్ డి వో విజయలక్ష్మి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ పరిశీలించిన కలెక్టర్

**దాతలు ముందుకు వచ్చి దాతృత్వం చాటుకోవాలి**
**చిరు వ్యాపారులకు అన్న క్యాంటీన్లు వరం**
**అన్న క్యాంటీన్ పరిశీలనలో కలెక్టర్ మహేష్ కుమార్**





రామచంద్రపురం, జూలై 7(శ్రీచక్ర) నిరుపేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లకు దాతలు ముందుకు వచ్చే తమ దాతృత్వం చాటుకోవాలని కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ కోరారు ఈ మేరకు సోమవారం ఆయన ఆర్డీవో దేవరకొండ అఖిలతో కలిసి రామచంద్రపురంలో స్థానికంగా గల అన్న క్యాంటీన్ నుపరిశీలించారు. ఈసందర్భంగా అన్న క్యాంటీన్ నిర్వహణ తీరును ఆయన పరిశీలించి మాట్లాడుతూ అందరి ఆకలి తీర్చే అక్షయ పాత్రగా అన్న క్యాంటీన్లు సమర్థవం తంగా నిర్వహించాలన్నారు. అన్నదానాన్ని మహాభాగ్యంగా భావిం చాలన్నారు కేవలం రూ 5 లకే ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు నాణ్యమైన భోజనం పరిశుభ్రమైన వాతావరణంలో పెట్టే విధంగా ఆర్టిజిఎస్, ఐ వి విఆర్ఎస్ లద్వారా లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రభుత్వం సేకరిస్తుందన్నారు. క్యాంటీన్లో మెనూ ప్రకారం సమయ పాలన పాటిస్తూ నాణ్యత ప్రమాణాలతో తాజాగా భోజనాన్ని వడ్డించాలని ఆయన ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. భోజన నాణ్యత సంతృప్తిస్థాయిలను లబ్ధిదారులు అడిగి తెలుసుకోగా వారు భోజన నాణ్యత పట్ల సంతృప్తిని వ్యక్తం వ్యక్తం చేశారన్నారు. క్యాంటీన్లో వంట పాత్రలు కంచాలు పరిశుభ్రత శుభ్రతకు వాడే సర్ఫులు, సబ్బులు , టోకెన్ల జారీ, భోజనం వడ్డన వంటి ప్రక్రియలతో పాటు మౌలిక వసతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని ఆయన స్పష్టం చేశారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అన్న క్యాం టీన్ నిరుపేదల ఆకలి తీర్చడంలో కీలకంగా మారాయన్నారు.విధ రంగాలలో జీవనోపాధి పొందుతున్న చివరి స్థాయి కార్మికులు అన్న క్యాంటీ న్లను ఆశ్రయించి ఆకలి తీర్చు కుంటున్నారనడం లో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలిపారు. దిగువ స్థాయి రోజువారి చిరు వ్యాపారస్తుల పాలిట ఈ క్యాంటీన్లు ఒక వరంగా మారి ఆకలిని తీర్చడంలో కీలక భూమిక పోషిస్తు న్నాయన్నారు అన్ని వర్గాలకు చెందిన పేదలు, పూటగడవని నిరుపేదలు మాత్రమే కాదు మధ్య తరగతి వారు అన్న క్యాంటీన్లకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు హోటళ్ల కు వెళ్లే ఆర్థిక స్తోమత లేని వారు ఒక్కసారైనా అన్న క్యాం టీన్లో తిందాం అనే ఆసక్తితో ఆటో డ్రైవర్లు, కూరగా యలు, పండ్ల వ్యాపారులు, ఇతర చిరు వ్యాపారులు. తాపీ కార్మి కులు, కార్పెంటర్లు, ప్లంబర్లు, పెయింటర్లు, నిరుద్యోగులు, వలస కూలీలకు క్యాంటీన్లు ఆసరాగా మారి ఆదరాభి మానాలను చూరగొనీటు న్నాయన్నారు విద్యార్థు లు. గదులు అద్దెకు తీసుకుని ఉంటున్న. వారంతా అన్న క్యాం టీన్లనే ఆశ్రయిస్తు న్నారన్నారు నిరుపేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపి స్తోందన్నారు ఆహ్లాదకర, పరిశు భ్రమైన వాతావ రణం పేదల కడుపునింపి పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో కార్యక్రమాన్ని పునరుద్ధ రించినట్లు తెలిపారు మంచి ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతా వరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ వసతిగృహ అధికారులు, తాసిల్దార్ బి మృత్యుంజ యరావు, మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ నిర్వాహణ పర్యావరణ పరిరక్షణకు దోహం

**ప్రజల ఆరోగ్యానికి అత్యంత కీలకం**
**22,500 టన్నులు చెత్త ప్రాసెసింగ్ కు ఆదేశం**
**బాలికలు వసతి గృహ పరిశీలన.జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**





రామచంద్రపురం, జులై 7(శ్రీ చక్ర) డంపింగ్ యార్డ్ నిర్వహణ అనేది పర్యావరణ పరిర క్షణ మరియు ప్రజారోగ్యా నికి అత్యంత కీలకమైన అంశమని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మున్సి పల్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక పట్టణంలో ఏళ్ళతరబడి సేకరించబడిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించిన డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్థానిక మున్సిపల్ అధికారులు సంయుక్తంగా సందర్శించారు. సమర్థవం తమైన నిర్వహణ లేకపోతే డంపింగ్ యార్డులు తీవ్ర మైన సమస్యలు సృష్టించి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతాయని ఆయన స్పష్టం చేశారు. పేరుకు పోయిన చెత్తను లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ చేసి ఆచెత్త నుండి మట్టి, ప్లాస్టిక్, ఇతరాలు వేరు చేసే ప్రాసెసింగ్ పరికరాన్ని పరిశీలించి వేరు చేసే ఏజెన్సీ అయిన తరుణి ఏజెన్సీస్ కాంట్రాక్టర్ తో 22,500 టన్నుల చెత్త త్వరగా ప్రాసెసింగ్ చేయాలని ఆదేశించారు. స్థానిక పురపాలక సంఘంలో ప్రతిరోజు ఎంతమేర చెత్త సేకరణ జరుగుతుంది అనే విషయాలు మున్సిపల్ కమిషనర్ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రైవేటు భవనంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆయన సందర్శిం చారు. దోమల నుండి రక్షణ కొరకు వసతి గృహ కిటికీల కు గుమ్మాలకు దోమల మెస్సులు ఏర్పాటు చే యాలని ఆదేశించారు. వసతి గృహంలో వసతి పొందుతున్న 134 మంది బాలికల వ్యాయామం కొరకు ప్రక్కనే ఉన్న మున్సిపల్ పార్కు యందు కొంతమేర స్థలాన్ని కేటాయించి చుట్టూ ప్రహరి గోడ నిర్మించి బాలికల కొరకు క్రీడా ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులు ఆదేశించారు. తడి పొడి చెత్తలు పునర్వి నియోగం రీసైక్లింగ్ ప్రాపర్ గా నిర్వహిస్తూ ఎటువంటి దుర్గంధం జనావాసాలకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్త లు పాటించాలన్నారు. డంపింగ్ యార్డ్ నుండి క్రిమి కీటకాలు వ్యాప్తి చెందకుండా క్రిమిసంహారక చర్యలు చేపట్టాలి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ వసతిగృహ అధికారులు, తాసిల్దార్ బి మృత్యుంజ యరావు, మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవటంలో వంగవీటి మోహన్ రంగా ఫ్లెక్సీ చించివేత...!

**ఫ్లెక్సీ చించివేతపై అభిమాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**
**ఆచూకీ తెలిపిన వారికి 50,వేలు నజరానా**
**మా భావజాలానికి రక్షణ ఇవ్వండి : డాక్టర్ నాగేంద్ర**




కాజులూరు, జూలై 7 (శ్రీచక్ర)వంగవీటి మోహన్ రంగ జయంతి పురస్కరించుకుని ఆయన అభిమాని ఏర్పాటుచేసిన భారీ ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించి వేయడంతో ఆ అభిమాని మనోభావం దెబ్బతిని స్థానిక గొల్లపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంఘటన ఇది. వివరాల్లోకి వెళితే కాజులూరు మండలం బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ తనయుడు కాపు సామాజిక వర్గానికి చెందిన జనసేన యువనేత నాగేంద్ర ప్రసాద్ (నాగేంద్ర) తన అభిమాన నేత దివంగత వంగవీటి మోహన్రంగా జయంతి పురస్కరించుకుని మండలానికి చెందిన ఆర్యవటంలో కాకినాడ- కోటిపల్లి ప్రధాన రహదారి ఆనుకుని బంధనపూడి గ్రామం వెళ్లే రహదారిలో కోళ్ళ తూము సెంటర్ వద్ద భారీ ఫ్లెక్సీని వేయించి ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలో దేశ ప్రధాని మోదీ,రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి సత్యం, జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లతోపాటు గొల్లపాలెం గ్రామానికి చెందిన పలువురు కూటమి నేతలు ఫోటోలు సైతం వేయించి సుందరంగా తీర్చిదిద్ది సెంటర్లో పెట్టించారు. ఇది గమనించిన కొందరు గిట్టని వ్యక్తులు అదే రోజు రాత్రి ఆ ఫ్లెక్సీని చించి వేయడం జరిగిందని నాగేంద్ర ఈ సందర్భంగా తెలియజేశారు. దీంతో విషయం తెలిసిన నాగేంద్ర గొల్లపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అంతటితో ఆగకుండా ఫ్లెక్సీని చింపిన వ్యక్తులు ఎవరికైనా తెలిస్తే తనకు తెలియజేయాలని అలా తెలియజేస్తే సమాచారం గోప్యంగా ఉంచి 50 వేల రూపాయలు తాను బహుమతిగా ఇవ్వనున్నట్లు నాగేంద్ర పేర్కొన్నారు. అయితే నాగేంద్రకు నేతలు, అభిమా నులుకు సంబంధించి ఏకార్యక్రమం వచ్చినా ముందుగా తాను పలు సెంటర్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం పరిపాటి ఇదే తరహాలో ఆయన ఇక్కడ తన అభిమాన కాపు సామాజిక వర్గానికి చెందిన నేత మోహన్ రంగా ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. మునుపెన్నడూ లేని ఇలాంటి సంఘటన ప్రస్తుత ఇక్కడ చోటు చేసుకోవడం మండలంలో గ్రామాలతో పాటు నియోజకవర్గ స్థాయిలో సంఘటన చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా నాగేంద్ర ఫ్లెక్సీ చించివేతపై స్పందిస్తూఅది కేవలం ఫ్లెక్స్ మాత్రమే కాదని మా మనస్సుల్లో ఉన్న మా అభిమాన నేత వంగవీటి మోహనరంగా గౌరవం అని అన్నారు.ఇందులోవీధి ఒడ్డు ఓ హద్దు కాదుని అది మా గౌరవా నికి నిలయమైన స్థలంగా పేర్కొన్నారు. మా నాయకుడు వంగవీటి మోహన రంగ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని కొందరు దుర్మార్గులు అర్ధరాత్రి చింపి వేయడం దుర్మార్గమైన చర్యగా ఆయన పేర్కొన్నారు.ఈ చర్య కేవలం ఫ్లెక్సీని చింపివేయడమేగానీ,మా భావజా లాన్ని,మారక్తంలోఉన్న నాయ కుడి స్ఫూర్తిని చెరిపివేయలేరని ఈ చర్యతో మరింత స్ఫూర్తిని కలుగజేసిం దని నాగేంద్ర ఆవేశంగా తన మనోభా వాన్నిబయటపెట్టారు.వంగవీటి మోహ న్ రంగా ఆత్మకుగౌరవం,మాభావ జా లా నికి రక్షణ ఇవ్వండి అంటూఈ సందర్భంగా నాగేంద్ర పేర్కొన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన నేత వంగవీటి మోహన్ రంగా ఫ్లెక్సీని చింపి వేసినప్పటికీ తమ నేత అని గౌరవంగా బహిరంగంగా చెప్పుకొనే ఆ సామాజిక వర్గానికి గాని, ఈ సంఘటనపై మౌనంగా ఉండటం గమనార్హం

## మైనర్ బాలిక మొహంపై యాసిడ్ పోస్తానని బెదిరించి, పదేపదే లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి జీవిత కాల కఠిన కారాగార శిక్ష.రూ.1'11'000 జరిమానా,

**జరిమానాలో 1,00,000/- రూపాయలు బాధితరాలకి నష్టపరిహారం చెల్లించే విధంగా తుది తీర్పును వెల్లడించిన భీమవరం పోక్సో కోర్టు జడ్జ్ బి. లక్ష్మీనారాయణ**

భీమవరం/ ఇరగవరం జూలై 7 (శ్రీచక్ర)×మైనర్ బాలిక మొహంపై యాసిడ్ పోస్తానని బెదిరించి, పదేపదే లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి జీవిత కాల కఠిన కారాగార శిక్షతో పాటు లక్షా పదకొండు వేల రూపాయలు జరిమానా విధిస్తూ, జరిమానాలో 1,00,000/- రూపాయలు బాధితరాలకి నష్టపరిహారం చెల్లించే విధంగా భీమవరం పోక్సో కోర్టు జడ్జ్ బి. లక్ష్మీనారాయణ తీర్పు చెప్పినట్లు జిల్లా ఎస్పీ సోమవారం తెలిపారు.. ఈ కేసు కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ×నిందితుని వివరములు:నీలపు గోపికృష్ణ ఏ గోపాలకృష్ణఏ గోపి, తండ్రి: లక్ష్మణరావు(లేటు), వయసు: 22 సంవత్సరాలు, డోర్ నెంబర్: 7-189, మసీదు వీధి, చెరువుగట్టు, రేలంగి గ్రామం, ఇరగవరం మండలం×కేసు వివరములు:15 సంవత్సరాల వయసుగల మైనర్ బాలిక మొహంపై యాసిడ్ పోస్తానని బెదిరించి, పదేపదే లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ 2021 జూలై 8 న సదరు మైనర్ బాలిక తాతయ్య ఇరగవరం పోలీస్ స్టేషన్లో ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి ఎస్సై జానా సతీష్ క్రైమ్ నెంబర్. 310/2021 అండర్ సెక్షన్ 448,354(డి),376(3),376(2)(ఎన్),506 ఐపీసీ,అండ్ సెక్షన్ 5(1) రెడ్ విత్ 6 నీట పోక్సో యాక్ట్ 2012 ప్రకారం కేసు నమోదు చేయగా, అప్పటి నర్సాపురం డీఎస్పీ పి.వీరంజనేయరెడ్డి దర్యాప్తు ప్రారంభించి, కోర్టు నందు చార్జ్ షీట్ దాఖలు చేయగా, సుదీర్ఘ విచారణ అనంతరం నిందితుడిపై మోపబడిన అభియోగాలు రుజువు కావడంతో పోక్సో కోర్టు జడ్జ్ బి. లక్ష్మీనారాయణ గారు, సదరు నిందితుడికి. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ)లోని సెక్షన్ - 376(2)(ఎన్), 373(3) మరియు లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోక్సో) చట్టంలోని సెక్షన్ - 5(ఎ) తీ/లి సెక్షన్ - 6 ప్రకారం జీవిత కాలం కఠిన కారాగార శిక్ష , 1,00,000/- రూపాయల జరిమానా (జరిమానా చెల్లించలేని పక్షంలో మూడు నెలల సాధారణ జైలు శిక్ష ), ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ)లోని సెక్షన్ - 448 ప్రకారం 6 నెలల కఠిన కారాగార శిక్ష , 1,000/- రూపాయల జరిమానా (జరిమానా చెల్లించలేని పక్షంలో మూడు నెలల సాధారణ జైలు శిక్ష ),ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ)లోని సెక్షన్ - 354(డి) ప్రకారం 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , 5,000/ - రూపాయల జరిమానా (జరిమానా చెల్లించలేని పక్షంలో మూడు నెలల సాధారణ జైలు శిక్ష ),ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ)లోని సెక్షన్ - 506 ప్రకారం ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష , 5,000/- రూపాయల జరిమానా (జరిమానా చెల్లించలేని పక్షంలో మూడు నెలల సాధారణ జైలు శిక్ష ), పై సెక్షన్ల ప్రకారం విధించిన రూ. 1,11,000/- జరిమానా నుండి, రూ. 1,00,000/- మొత్తాన్ని, సి ఆర్ పి సి .లోని సెక్షన్ - 357 కింద బాధితురాలికి నష్టపరిహారం చెల్లించాలని తుది తీర్పును వెల్లడించడం జరిగింది.పైన పేర్కొనబడిన శిక్షలన్నీ ఏకకాలంలో అమలయ్యే విధంగా తుది తీర్పును వెల్లడించడం జరిగింది.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బ్రహ్మయ్య వాదనలు వినిపించగా, సాక్షులను సమయానికి కోర్టులో హాజరు పరచడం ద్వారా ఈ కేసులో త్వరితగతిన తీర్పు వెలువడేందుకు కీలకంగా వ్యవహరించిన ఇరగవరం ఎస్సై జానా సతీష్, హెడ్ కానిస్టేబుల్స్ ఎం. వెంకటేశ్వరరావు, రమేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# జిల్లావ్యాప్తంగా యువతకు సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళా సంబంధిత నేరాలు పై అవగాహన సదస్సు








భీమవరం జూలై 7( శ్రీచక్ర )జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఆదేశానుసారం పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులు జిల్లావ్యాప్తంగా యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడానికి, నేరాల పట్ల అవగాహన కల్పించడానికి విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళా సంబంధిత నేరాలు మరియు రోడ్డు భద్రతా నియమాలు మొదలగు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు జిల్లాలోని వివిధ కళాశాలలు, పాఠశాలలు మరియు సామాజిక సేవా సంస్థల సహకారంతో, యువతను లక్ష్యంగా చేసుకుని, వారికి ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలు:ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్, సైబర్ బెదిరింపులు, సోషల్ మీడియా దుర్వినియోగం మరియు డిజిటల్ లావాదేవీలలో భద్రతా చర్యలపై యువతకు అవగాహన కల్పిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగితే ఫిర్యాదు చేయాల్సిన విధానంపై వివరిస్తున్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు: గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సామాజిక దుష్పరిణామాలు మరియు చట్టపరమైన చిక్కుల గురించి వివరిస్తున్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి బారిన పడిన వారిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని యువతకు సూచిస్తున్నారు. మహిళా సంబంధిత నేరాలు:ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపులు, గృహహింస వంటి మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పిస్తున్నారు. మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలు, శక్తి యాప్, 112, 100 వంటి హెల్ప్‌లైన్ నంబర్‌ల ప్రాముఖ్యతను వివరిస్తున్నారు. ఆత్మరక్షణ పద్ధతులపై కూడా సూచనలు ఇస్తున్నారు. రోడ్డు భద్రతా నియమాలు: ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ పెట్టుకోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన ఆవశ్యకతపై యువతకు అవగాహన కల్పిస్తున్నారు.విద్యార్థులు మరియు యువత ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు యువతను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో, సురక్షితమైన సమాజాన్ని నిర్మించడంలో ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా కూరపాటి శంకర్ రెడ్డి పరిచయ వేదిక కార్యక్రమం



సత్యవేడు,జూలై 07(శ్రీచక్ర):సత్యవేడు లోని ఓ ప్రైవేట్ కల్యాణమండపం లో సత్యవేడు టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి పరిచయ వేదిక కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సత్యవేడులో టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గా కూరపాటి శంకర్ రెడ్డి కి అందరూ సహక రించి నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఏడు మండలాలలో కూడా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చురుకుగా పాల్గొని కార్యక్రమం ను జయప్రదం చేయాలని అన్నారు. మరికొద్ది రోజుల్లో స్థానిక కమిటీలు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం ఎవరి ప్రతిభ వారు చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా అధ్యక్షులు,యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ,సత్యవేడు, నాగలాపురం, నారాయణవనం ,పిచ్చాటూరు,బీఎన్ కండ్రిగ,వరదయ్య పాలెం,కేవీబీపురం,ముఖ్య నాయకులు,తెలుగు మహిళ నాయకురాళు ,,పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం వి ఆర్ కండ్రిగ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలు పంచిపెట్టారు.

# పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవు.. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుదారులతో మాట్లాడి నాణ్యమైన పరిష్కారం చూపాలి. .. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**




భీమవరం జూలై 7 (శ్రీచక్ర)సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసి రెడ్డి, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 165 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నందున జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన, నాణ్యమైన పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని ఆదేశించారు. జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించాలన్నారు. ఫిర్యాదుదారునితో మాట్లాడకుండా ఫిర్యాదును ముగించరాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియపై ఐవిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదుదారులతో మాట్లాడి అభిప్రాయాన్ని సేకరించినప్పుడు ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందాను అనే సమాధానం ఇచ్చేలా సమస్యను పరిష్కరించాలన్నారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులలో కొన్ని ఇలా ఉన్నాయిఏ భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామం నివాసి పేరిచర్ల చంద్రకాంతం (84) నాకు ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారని, నా కుమారులు నాకు వైద్యం చేయించడం గాని, భోజనం గాని పెట్టడం లేదని, నా చిన్న కుమారుడు పేరేచర్ల నరసింహ రాజు నాకు ఉన్న 242 చదరపు గజాల స్థలాన్ని హాస్పిటల్ కి వెళ్దామని చెప్పి రిజిస్టర్ ఆఫీస్ కి తీసుకెళ్లి బలవంతంగా వేలిముద్రలు వేయించుకొని రాయించుకున్నారని జిల్లా కలెక్టర్ కు పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ పూర్వపరాలను పరిశీలించి వయోవృద్ధుల చట్టం ప్రకారం తగు చర్యలకు ఫైల్ ను సిద్ధం చేయాలని వయోవృద్ధుల ట్రిబ్యునల్ మెంబర్ మేళం దుర్గా ప్రసాద్ ను ఆదేశించారు. ఏ రొయ్యలు పట్టుబడి సమయంలో తూకాలలో జరుగుతున్న మోసాలపై పశ్చిమ గోదావరి జిల్లా రొయ్య రైతుల వెల్ఫేర్ ఫెడరేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సరైన స్థిరీకరణ జరిగిన తూకా యంత్రాలను అమ్ముతున్నారా లేదా అనే విషయంలో సంబంధిత అధికారులతో ఆకస్మిక తనిఖీలు జరిపించాలని, తక్కువ తూకాలు చూపి మోసం చేసే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ, రైతుల ఫిర్యాదుల పై స్పందించేందుకు ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఏ వీరవాసరం మండలం నందమూరు గురువుకు చెందిన చింత వెంకన్న వయస్సు 62 సంవత్సరాలు అర్జీ సమర్పిస్తూ తాను బ్రెయిన్ స్ట్రోక్ వల్ల పూర్తిగా మంచానికే పరిమితమై ఉన్నానని, నిత్య జీవిత అవసరాలన్నీ ఇతరుల సహాయంతోనే పూర్తి చేసుకోవలసిన పరిస్థితిలో ఉన్నానన్నారు. ఇటువంటి స్థితిలో నాకు వైద్య సహాయం మరియు జీవనాధారం కొరకు ప్రభుత్వం వారు అందిస్తున్న 15,000 రూపాయాల పింఛన్ మంజూరు చేయాలని ఏ యలమంచిలి మండలం అడవిపాలెం గ్రామానికి చెందిన ఉండ్రాజవరపు రూతమ్మ అర్జీని సమర్పిస్తూ, తనకు ఒంటరి మహిళ పింఛన్ మంజూరు అయిందని, ఇటీవల ఉపాధి కొరకు గల్ఫ్ వెళ్ళడం జరిగిందని, అక్కడ అనారోగ్య కారణంగా వైద్యం చేయించుకుని ఆరు నెలల తదుపరి అడవిపాలెం గ్రామానికి వచ్చానన్నారు. ఒంటరి మహిళ పింఛను కొరకు సచివాలయంలో సంప్రదించగా ఆరు నెలలు తీసుకోకపోవడం వల్ల పింఛన్ రద్దు చేయడం జరిగింది అన్నారు. దయచేసి నా ఒంటరి మహిళ పింఛను తిరిగి పునరుద్ధరించవలసిందిగా కోరారు. ఏ భీమవరం మండలం జొన్నలగరువు చిన్న పేటకు చెందిన బొడ్డు రాజేశ్వరి అర్జీని సమర్పిస్తూ, తనకు జొన్నలగరువులో ఐదు సెంట్లు స్థలం ఉందని నాలుగు ప్రక్కల రోడ్డు ఉండటంవల్ల అరసెంటు భూమి తగ్గిందని దయచేసి సర్వే చేయించి ఐదు సెంట్లు స్థలం ఇప్పించాలని కోరారు. ఏ వీరవాసరం మండలం ఉత్తర పాలెం పంచాయితీ పడమటి పాలెం గ్రామానికి చెందిన పితాని అర్జున్ రావు పడమటిపాలెం గ్రామంలో కొత్తగా రేషన్ షాప్ పెట్టుకోవడానికి అనుమతి కొరకు అర్జీని సమర్పించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరావు, భీమవరం మున్సిపాలిటీ సహాయ కమిషనర్ ఏ.రాంబాబు, డిపిఓ ఎన్.రామ్నాథ్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ జి.గీతా బాయి, వయోవృద్ధుల ట్రిపునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం: మంత్రి అనగాని సత్యప్రసాద్







తిరుపతి,జూలై 07(శ్రీచక్ర):స్వర్ణాంధ్ర విజన్- 2047లో భాగంగా డిస్ట్రిక్ట్ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్(ద్వాపు) మరియు పి4 పై రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు,స్టాంప్స్ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రాన్ని నెంబర్1 గా ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ డాక్యుమెంట్ కు రూపకల్పన చేస్తున్నారని అన్నారు. జీరో పావర్టీ దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం అని,చరిత్రలో ఎన్నడు లేని విధంగా జిల్లా,నియోజకవర్గ విజన్ డెవలప్మెంట్ ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. జిల్లా నియోజకవర్గ విజన్ ప్లాన్ల రూపకల్పనలో ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశ్రమ, సర్వీస్ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. తిరుపతి జిల్లాను రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలబెట్టాలని,ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ హామీలన్నింటినీ నెరవేరుస్తున్నామన్నారు. పాఠశాలలో ప్రారంభంలోనే తల్లికి వందనం లో భాగంగా తల్లుల ఖాతాలో నగదును జమ చేశామని,త్వరలో రైతులకు ఆర్థిక సహాయం అందించనున్నామన్నారు. ఆగస్టు 15 నాటికి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని,పి-4కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోపు వారిని ఆదుకునే చర్యలు చేపడతామన్నారు. మార్గదర్శు లను గుర్తించి వారి ద్వారా బంగారు కుటుంబాలను ఆదుకోనున్నామన్నారు. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించే వరకు చర్యలు తీసుకునేలా ప్రణాళిక రచించామని,ఇందుకోసం ప్రతి నియోజకవర్గంలోనూ అనుసంధాన కార్యకర్తలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ప్రజాహితం కోరే ప్రభుత్వమని సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబాన్ని కలుస్తున్నామన్నారు. ప్రజల స్పందన తెలుసుకొని అడుగులు వేస్తామని,2018లో తెలుగుదేశం ప్రభుత్వమే మామిడి రైతులను ఆదుకునే చర్యలు చేశామన్నారు. మరలా ఇప్పుడు ఎన్నడు లేని విధంగా కేజీకి నాలుగు రూపాయలు చొప్పున తోతాపురి మామిడి రైతులకు సబ్సిడీని అందిస్తున్నామని,ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. కుప్పంలో ఇటీవలే పల్ప్ ఇండస్ట్రీ యాజమాన్యులు,రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చలు జరిపి రైతులను ఆదుకోవాలని కోరామని,పొగాకును కొనుగోలు చేశామని,కోకో,మామిడి రైతులను ఆదుకున్నామన్నారు. రైతుల నుండి ధాన్యాన్ని సేకరించి ఆదుకున్నామని,నియమ నిబంధనల మేరకు ఉద్యోగ బదిలీలు చేపట్టాం అన్నారు. తమ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలు,ప్రజాప్రతినిధులు, అధికారులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ కు సంబంధించి కే.సి.కెనాల్ నుండి కర్నూలు జిల్లా ఆయకట్టు 3763 ఎకరాలకు జూలై 15 వ తేది నుండి నీటి విడుదలకు నిర్ణయం

కర్నూలు, జూలై 07 (శ్రీచక్ర): ఖరీఫ్ కు సంబంధించి కే.సి.కెనాల్ నుండి కర్నూలు జిల్లా ఆయకట్టు3763 ఎకరాలకు జూలై15 వ తేది నుండి నీటిని అందించేందుకు నీటిపారుదల సలహా మండలి నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారంకలెక్టరేట్ సమావేశ మందిరంలోనిర్వహించిన నీటిపారుదల సలహా మండలి సమావేశం లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,ఎమ్మెల్సీ బిటినాయుడు, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ ఎల్ సి కి సంబంధించి జూలై 10 వ తేదీ ఇండెంట్ పెడితే, 18 వ తేది నుండి నీటిని విడుదల చేసేలా నీటి పారుదల సలహా మండలి ద్వారా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు .గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించడం జరిగిందన్నారు. హంద్రీ నీవానుండి కల్లూరు మండలం నాయకల్లు, కోడుమూరు మండలం లద్దగిరి గ్రామాల వద్ద రెండు స్లూయిస్ లు ఏర్పాటు

**Xఉమ్మడి జిల్లాలో 68 చెరువులు నింపే పథకంలో భాగంగా హంద్రీ నీవా నీటితో జిల్లాలో ఉన్న 33 ట్యాంక్ లను పూర్తిగా నింపాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయడం జరిగిందన్నారు. హంద్రీ నీవా కాలువ సామర్థ్యం 3850 క్యూసెక్కులకు పెంచుతూ చేపడుతున్న విస్తరణ పనులను త్వరలో పూర్తిచేసి, జూలై 15 నుంచి నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు.. ఇది జిల్లాకు మంచి విషయం అని కలెక్టర్ పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో 68 చెరువులు నింపే పథకంలో భాగంగా హంద్రీ నీవా నీటితో జిల్లాలో ఉన్న 33 ట్యాంక్ లను పూర్తిగా నింపాలన్నారు. గత ఏడాది జిల్లాలో అన్ని చెరువులను నింపడం వల్ల జిల్లాలో నీటి సమస్య అంతగా రాలేదన్నారు.. అదే విధంగా ఈసారి కూడా జూలై 15 వ తేది నీటినివిడుదల చేయగానే, చెరువులు నింపేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.. ఇలాగే మార్చి 31 వరకు చెరువులను నింపుతూనే ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. చెరువుల్లో పూడికతీత అవసరమైతే ఎన్రెగ్స్ కింద వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇరిగేషన్ అధికారులు తహసీల్దార్లు టీములుగా ఏర్పడి, ఆయా ప్రాంతాల్లో చెరువులను వీఆర్వోల ద్వారా విజిట్ చేయించి, ఎక్కడైనా దెబ్బతిని ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు నగరానికి తాగు నీటి సమస్య లేకుండ హెచ్ ఎన్ ఎస్ ఎస్ కి ఎప్పుడైతే నీటిని విడుదల చేస్తారో, ఆ వెంటనే గాజుల దిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని కలెక్టర్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారిని ఆదేశించారు.

# నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దుండగలు డాడీ చేయడం బాధాకరం...

**వైసీపీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వి సుబ్రహ్మణ్యం..,**

కోట జూలై 7 (శ్రీచక్ర) : సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు నల్లపురెడ్డి.ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి మీద దుండగుల దాడి చేయడం చాలా బాధాకరం. ఎంతో రాజకీయ చరిత్ర కలిగినటువంటి కుటుంబం 45 సంవత్సరాల పైగా రాజకీయ చరిత్ర సృష్టించినటువంటి తన తండ్రి గారు నల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు రాష్ట్ర రాజకీయాలు శాసించారు. 90 సంవత్సరాల వృద్ధురాలు ఇంటిలో ఉన్నా గాని ఆమెను కూడా నెట్టేసి ఇంటి మీద దాడి చేసి,కార్లు ధ్వంసం చేయడం దుర్మార్గమని ఈ దాడిని యావత్ జిల్లా ప్రజలు కండిస్తున్నారని ఇలాంటి సంస్కృతి సాంప్రదాయం ఇంతవరకు నెల్లూరు జిల్లాలో సింహపురి నగరంలో జరగలేదని అన్నారు. అలాంటిది ఇప్పుడు ఈ విధంగా నాయకుల మీద నాయకుల ఇళ్ల మీద పట్ట పగలే దాడి చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు చూస్తుంటే రాజకీయాలు అంటేనే అసహ్యం వేస్తుందని,వీటిని చూస్తే విలువలో ఉన్నవారు,చదువుకున్న వారు రాజకీయాలులో ఉండలేరన్నారు. ఈ దాడి చేసిన వారి మీద చర్యలు తీసుకొని వీరిని కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఇది మంచి సంప్రదాయం కాదని రాజకీయాలు లో ఏదైనా ఉంటే విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవాలి కానీ ఇలా ఒకరి మీద ఒక దాడి చేసుకోవడం ఇళ్ల మీద దాడి చేయడం మంచిది కాదని వైసీపీ ఇంటలెక్చ్యువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వి సుబ్రహ్మణ్యం తెలిపారు.

# స్పోర్ట్స్ న్యూస్

## బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో భారీ ఓటమి.. లార్డ్స్ టెస్ట్ కోసం డేంజరెస్ బౌలర్‌ను దించుతున్న ఇంగ్లండ్..!

బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో ఇంగ్లండ్ ఘోర పరాజయం పాలైంది. 336 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 1-1తో సమం చేసింది. ఈ నెల 10 నుంచి మూడో టెస్ట్ జరుగనున్నది. తొలి టెస్ట్‌లో గెలిచిన ఇంగ్లండ్ జట్టు.. రెండోటెస్టులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఘోర పరాజయంతో లార్డ్స్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ కోసం ఆతిథ్య జట్టు కీలక మార్పులు చేసింది. రెండో టెస్టులో బౌలర్లు పెద్దగా రాణించకపోవడంతో టీమ్ మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నది. బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్ త్రయం అద్భుతం చేయలేకపోయింది. ఈ క్రమంలో ప్లేయింగ్-11లో పేసర్ గస్ అట్కిన్సన్‌ను మూడో టెస్టుకు ఎంపిక చేసింది. ఇంగ్లండ్ జట్టు జోఫ్రా ఆర్చర్‌తో పాటు జామీ ఓవర్టన్‌కు ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉన్నది. ఓవర్టన్, అట్కిన్సన్ బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ చేసే సత్తా ఉన్నది. దాంతో జట్టు ప్రయోజనకరంగా ఉండనున్నది. లార్డ్స్ మైదానం ఫాస్ట్ బౌలర్లకు ఉపకరిస్తుంది. ఈ క్రమంలో షోయబ్ బషీర్ స్థానంలో అదనంగా ఫాస్ట్ బౌలర్‌ను ఆడించాలని భావించే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో క్రిస్ వోక్స్ లేదంటే కార్సేకు అవకాశం ఇవ్వొచ్చు. అదే సమయంలో ఓ బ్యాట్స్‌మన్‌కి విశ్రాంతి ఇస్తే.. జాకబ్ బెథెల్‌ను తుదిజట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. బెథెల్ స్పిన్ బౌలింగ్ కూడా చేయగలడు. రెండోటెస్టులో ఐదురోజు వర్షం కారణంగా ఆట ఆలస్యంగా మొదలైంది. ఆ తర్వాత టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్‌ను 336 పరుగుల తేడాతో భారత్ ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. బర్మింగ్‌హామ్ టెస్టులో ఆకాశ్ 186 పరుగులు ఇచ్చి పది వికెట్ల కూల్చాడు. స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో ఆకాశ్ దీప్ అద్భుత బౌలింగ్‌తో టీమిండియాకు విజయాన్ని అందించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇన్నింగ్స్‌లో 88 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయగా.. ఇక రెండో ఇన్నింగ్స్‌లో 99 పరుగులు ఇచ్చి ఆరు వికెట్ల తీశాడు. 608 పరుగుల అసాధ్యమైన లక్ష్య ఛేధనలో ఆతిథ్య జట్టు 271 పరుగులకు ఆలౌట్ అయ్యింది.




## సునీల్ గవాస్కర్ రికార్డును బద్దలు కొట్టిన ప్రిన్స్..!

### విదేశాల్లో టెస్ట్ గెలిచిన అతిపిన్న కెప్టెన్‌గా శుభ్‌మన్ ఘనత..!

ఇంగ్లండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్సీతో అద్భుతంగా రాణించాడు. గిల్ నాయకత్వంలోని టీమిండియా ఇంగ్లండ్‌ను 336 పరుగుల భారీ తేడాతో ఓడించింది. ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ డబుల్ సెంచరీ, సెంచరీతో చెలరేగాడు. దాంతో ఏ ఆతిథ్య జట్టు సాధించలేని భారీ లక్ష్యం ఇంగ్లండ్ ముందుంచడంలో భారత్ విజయవంతమైంది. బర్మింగ్‌హామ్‌లో జరిగిన టెస్టులో టీమిండియా మొదట బ్యాటింగ్ చేసి తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసింది. ఆ తర్వాత ఇంగ్లండ్‌ను 407 పరుగులకు ఆలౌట్ చేయగా.. టీమిండియాకు 180 పరుగుల ఆధిక్యం లభించింది. శుభ్‌మన్ గిల్ సెంచరీ సహాయంతో టీమిండియా రెండవ ఇన్నింగ్స్‌ను 6 వికెట్లకు 427 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. దాంతో 607 పరుగుల ఆధిక్యాన్ని సాధించి.. ఇంగ్లండ్‌కు 608 పరుగల లక్ష్యాన్ని నిర్దేశించింది. భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 271 పరుగులకు ఆలౌట్ అయ్యింది. బర్మింగ్‌హామ్ మ్యాచ్‌లో విజయం భారత్‌కు చారిత్రాత్మక విజయం. ఎందుకంటే టీమిండియా గతంలో ఎప్పుడూ ఇక్కడ టెస్టు మ్యాచ్ గెలువలేకపోయింది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో గెలుపొంది ఎడ్జ్‌బాస్టన్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసింది. 25 సంవత్సరాల 301 రోజుల వయసులో విదేశాల్లో టెస్ట్ మ్యాచ్ గెలిచిన అతి పిన్న వయస్కుడైన భారత కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఈ విషయంలో 26 సంవత్సరాల 202 రోజుల వయసులో కెప్టెన్‌గా విదేశాల్లో టెస్ట్ మ్యాచ్ గెలిచిన సునీల్ గవాస్కర్‌ను అధిగమించాడు. 1976లో ఆక్లాండ్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో గవాస్కర్ నేతృత్వంలో టీమిండియా విజయాన్ని నమోదు చేసింది. రోహిత్ స్థానంలో గిల్ టెస్ట్ కెప్టెన్‌గా నియామకమైన విషయం తెలిసిందే. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత్‌కు ఓటమి ఎదురైంది. హెడ్‌కోచ్, శుభ్‌మన్ గిల్ విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. శుభ్‌మన్ గిల్ పట్టు వదలకుండా ఇంగ్లండ్ కంచుకోటగా చెప్పుకునే ఎడ్జ్‌బాస్టన్ స్టేడియంలోనే ఆతిథ్య జట్టును భారీ తేడాతో ఓడించి టీమిండియా బలంగా పునరాగమనం చేసింది. గిల్ నాయకత్వంలో భారత్ తొలిసారి టెస్ట్ గెలిచింది. బర్మింగ్‌హామ్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించిన తొలి ఆసియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఘనత సాధించాడు. భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగిన ఈ టెస్ట్ మ్యాచ్‌లో బ్యాట్స్‌మన్ మంచి ప్రదర్శన ఇచ్చారు. రెండుజట్లు కలిసి నాలుగు ఇన్నింగ్స్‌లో కలిపి మొత్తం 1628 పరుగులు చేశారు. ఇది ఇంగ్లండ్‌లో జరిగిన ఒక టెస్ట్ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు కావడం రెండోసారికావడం విశేషం. ఇంతకు ముందు లీడ్స్‌లో 1948లో ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో అత్యధిక పరుగులు నమోదయ్యాయి. ఆ మ్యాచ్‌లో మొత్తం 1650 పరుగులు చేశారు. అదే సమయంలో భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగిన బర్మింగ్‌హామ్ టెస్టులో మొత్తం 220 బౌండరీలో నమోదయ్యాయి. ఇది ఇంగ్లండ్‌లో జరిగిన ఒక టెస్టులో ఇన్ని బౌండరీలు నమోదవడం ఇది రెండోసారి. 2022లో నాటింగ్‌హామ్‌లో జరిగిన మ్యాచ్‌లో 249 బౌండరీలు నమోదయ్యాయి. ఇంగ్లండ్-న్యూజిలాండ్ పేరిట ఈ రికార్డు ఉన్నది.




## అతని వల్లే ఈ ఘోర పరాజయం: బెన్ స్టోక్స్

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అసాధారణ బ్యాటింగ్‌తోనే రెండో టెస్ట్‌లో ఓటమిపాలయ్యామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అన్నాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో అతను సుదీర్ఘ బ్యాటింగ్ చేయడంతో తమ బౌలర్లు, ఫీల్డర్లు అలసిపోయారని, ఎంత పుంజుకునే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదని చెప్పాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. 608 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 271 పరుగులకే ఆలౌటైంది. ఆకాశ్ దీప్(6/99) సంచల బౌలింగ్‌తో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో డబుల్ సెంచరీ, సెంచరీతో రాణించిన శుభ్‌మన్ గిల్(269, 161)కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బెన్ స్టోక్స్.. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడాన్ని సమర్థించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా అన్ని విభాగాల్లో తమ కంటే మెరుగైన ప్రదర్శన చేసిందని తెలిపాడు. ముఖ్యంగా రెండు తప్పిదాలు తమ విజయవకాశాలను దెబ్బతీసాయని చెప్పాడు. 'ఈ మ్యాచ్‌లో రెండు క్షణాలు కీలకంగా మారాయి. తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌ను 200/5 కట్టడి చేసినప్పుడు మేం చాలా సంతోషించాం. కానీ వారిని త్వరగా ఆలౌట్ చేయలేకపోయాం. మా బ్యాటింగ్ సమయంలో 80 పరుగులే 5 వికెట్లు కోల్పోయాం. అక్కడి నుంచి తిరిగి పుంజుకోవడం చాలా కష్టం. ఈ రెండు తప్పిదాలే మా విజయవకాశాలను దెబ్బతీసాయి. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం కష్టమైన నిర్ణయమే. కానీ నేను ముందుగా చెప్పినట్లు ప్రత్యర్థిని 200/5 కట్టడి చేశాం. అప్పుడు అందరూ సంతోషించారు. కానీ ఆట జరుగుతున్నా కొద్దీ పరిస్థితులు మా కంటే భారత్‌కే ఎక్కువ అనుకూలించాయి. ఈ మ్యాచ్‌లో మా కంటే భారత పేసర్లు మెరుగైన ప్రదర్శన చేయడంపై ఎలాంటి ఆందోళన లేదు. మేం కూడా ప్రతిదీ ప్రయత్నించాం. ప్రణాళికలను మార్చాం. జట్టు విజయం కోసం చేయగలిగినదంతా చేశాం. కానీ ప్రత్యర్థి ఆధిపత్యం చెలాయిస్తున్నప్పుడు తిరిగి మూమెంటమ్ అందుకోవడం చాలా కష్టం. అది వరల్డ్ బెస్ట్ టీమ్ అయిన భారత్‌పై మరీ కష్టం. శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. అసాధారణ బ్యాటింగ్‌తో మా పతనాన్ని శాసించాడు. సుదీర్ఘమైన మ్యాచ్‌లో ఆఖరి రోజు బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. మా ఆటగాళ్లంతా పూర్తిగా అలసిపోయారు. అయితే ఇది మళ్లీ మళ్లీ ఎదుర్కొనే పరిస్థితి. ఇందుకు అలవాటు పడాలి. జెమీ స్మిత్ జట్టులోకి వచ్చినప్పటి నుంచి మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. వికెట్ కీపర్‌గా గుర్తింపు పొందకున్నా.. బ్యాట్‌తో అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. సహజమైన ఆటతో చెలరేగుతున్నాడు. హ్యారీ బ్రూక్ ఆడిన విధానం అద్భుతం. అతని ప్రదర్శన మా విజయానికి సరిపోకపోయినా గొప్పది. ఈ ఓటమి గురించి చర్చిస్తాం. ఈ వారం మాకు కఠినంగా గడిచింది. . లార్డ్స్‌లో ఎలా పుంజుకుంటామో చూడాలి.'అని బెన్ స్టోక్స్ చెప్పుకొచ్చాడు.



## కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీ.. కొద్దిలో లారా రికార్డు మిస్..!




సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డుల హోరును మరవకముందే మరో క్రికెటర్ చరిత్ర సృష్టించాడు. కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీతో చెలరేగాడు వియాన్ మల్డర్ జింబాబ్వేతో జరుగుతున్న రెండో టెస్టులో మల్డర్ విధ్వంసక బ్యాటింగ్‌తో దడ పుట్టించాడు. దాంతో, సఫారీల తరఫున టెస్టుల్లో అత్యధిక స్కోర్ బాదిన ఆటగాడిగా నిలిచాడు. 367 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు. లేదంటే బ్రియాన్ లారా పేరిట ఉన్న రికార్డు కనుమరుగయ్యేది. బులవయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో ప్రత్యర్థి బౌలర్లను ఉతికారేసిన మల్డర్.. శతకంతో సంతృప్తి చెందలేదు. ద్విశతకం తర్వాత మరింత రెచ్చిపోయిన సఫారీ సారథి వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా రికార్డుకు చేరువయ్యాడు. అతడి జోరు చూస్తే 11 ఏళ్ల క్రితం ఇంగ్లండ్‌పై లారా 400లతో నెలకొల్పిన స్కోర్ బద్ధలవ్వడం ఖాయం అనిపించింది. క్రికెట్ పండితులు సైతం మల్డర్ అత్యధిక స్కోర్‌తో కొత్త చరిత్ర లిఖిస్తాడని అనుకున్నారు.

కానీ, అతడు మాత్రం అనూహ్యంగా ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు. లేదంటే.. కరీబియన్ లెజెండ్ రికార్డు కనుమరుగయ్యేది. క్రీజులో పాతుకుపోయి జింబాబ్వే బౌలర్లకు చుక్కలు చూపించిన మల్డర్ 334 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్సర్లతో 367 పరుగులు సాధించాడు.

టెస్టుల్లో అత్యధిక స్కోర్

బ్రియాన్ లారా (వెస్టిండీస్) ? 400 నాటౌట్, 2004లో ఇంగ్లండ్‌పై.

మాథ్యూ హెడెన్(ఆస్ట్రేలియా) ? 380 పరుగులు, 2003లో జింబాబ్వేపై.

బ్రియాన్ లారా (వెస్టిండీస్) ? 375 పరుగులు, 1994లో ఇంగ్లండ్‌పై.

మహేళ జయవర్దనే(శ్రీలంక) ? 374 పరుగులు, 2008లో దక్షిణాఫ్రికాపై.

వియాన్ మల్డర్ (దక్షిణాఫ్రికా) ? 367 నాటౌట్, 2025లో జింబాబ్వేపై.

## ఐసీసీ కొత్త సీఈవోగా సంజోగ్ గుప్తా నియామకం




దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి కొత్త సీఈవోగా మీడియా మొఘల్ సంజోగ్ గుప్తా ను నియమించారు. చాలా సుదీర్ఘమైన రీతిలో రిక్రూట్మెంట్ ప్రక్రియ జరిగింది. మార్చిలో కొత్త సీఈవో రిక్రూట్మెంట్ ప్రాసెస్ మొదలైంది. జియోస్టార్‌లో స్పోర్ట్స్ అండ్ లైవ్ ఎక్స్‌పీరియన్సెస్ సీఈవోగా చేశారాయన. ఐసీసీ సీఈవోగా తక్షణమే గుప్తా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఐసీసీ ఛైర్మన్‌గా జేషా కొనసాగుతున్న విషయం తెలిసిందే. సీఈవో పోస్టు కోసం సుమారు 25 దేశాల నుంచి 2500 అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. దాంట్లో 12 మంది అభ్యర్థులను షార్ట్ లిస్టు చేశారు. క్రీడా పరిపాలనా సంఘాలు, సీనియర్ కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా ఐసీసీ సీఈవో పోస్టు కోసం పోటీపడ్డారు. అయితే నామినేషన్స్ కమిటీకి ప్రతిపాదిత పేర్లను ఫార్వర్డ్ చేశారు. ఆ కమిటీ గుప్తాను కొత్త సీఈవోగా ఎన్నుకున్నది. ఐసీసీ కమిటీలో డిప్యూటీ ఛైర్మన్ ఇమ్రాన్ ఖవాజా, ఈసీబీ ఛైర్మన్ రిచర్డ్ థాంప్సన్, ఎస్ఎల్‌సీ ప్రెసిడెంట్ షమ్మి సిల్వా, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఉన్నారు. కమిటీ ప్రతిపాదించిన పేరును ఛైర్మన్ జేషా అప్రూవ్ చేశారు. ఆ తర్వాత ఐసీసీ బోర్డుకు చేరవేశారు. సీఈవోగా నియమితుడైన తర్వాత సంజోగ్ గుప్తా ప్రకటన రిలీజ్ చేశారు. క్రికెట్ అభివృద్ధికి సహకరించనున్నట్లు చెప్పారు. ఐసీసీ బోర్డు సభ్యులతో కలిసి పనిచేయనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టుగా గుప్తా తన కెరీర్‌ను మొదలుపెట్టాడు. 2010లో అతను స్టార్ ఇండియాలో చేరాడు. కాంటెంట్, ప్రోగ్రామింగ్, స్ట్రాటజీ అంశాల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. డిస్నీ, స్టార్ ఇండియా స్పోర్ట్స్ చీఫ్‌గా ఉన్నారు. జియోస్టార్ స్పోర్ట్స్ సీఈవోగా నవంబర్ 2024లో నియమితుడయ్యారు.

## నా ఫేవరేట్ జర్నలిస్ట్ ఎక్కడ? శుభ్‌మన్ గిల్ ఎకసెక్కాలు!

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనతో కాకుండా తన హాస్య చతురతతో ఆకట్టుకున్నాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌తో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన శుభ్‌మన్ గిల్ ఎట్టకేలకు విజయాన్నందుకుంది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఆదివారం ముగిసిన రెండో టెస్ట్‌లో భారత్ 336 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఎడ్జ్‌బాస్టన్ మైదానం వేదికగా భారత్‌కు ఇదే తొలి విజయం. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్(269, 161) సంచలన ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. మ్యాచ్ అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొన్న గిల్.. నా ఫేవరేట్ జర్నలిస్ట్ ఎక్కడా? అంటూ ఓ రిపోర్టర్‌ను ఆడుకున్నాడు. తన ఎకసెక్కాలతో నవ్వులు పూయించాడు. ఈ మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో ఓ ఇంగ్లీష్ జర్నలిస్ట్.. ఎడ్జ్‌బాస్టన్ మైదానం వేదికగా భారత్‌కు చెత్త రికార్డ్ ఉందని, ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదని గుర్తు చేశాడు. బుమ్రా లేకుండా ఈ మ్యాచ్ ఆడటంతో టీమిండియా గెలుపుపై సందేహాలు వ్యక్తం చేశాడు. విజయం తర్వాత పోస్ట్-మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో శుభమ్ గిల్.. ఆ జర్నలిస్ ఎక్కడా? అంటూ ప్రశ్నించాడు. అతను కనిపించకపోవడంతో ఎక్కడ ఉన్నాడు అతను? ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ రికార్డు గురించి అడిగిన సదరు వ్యక్తిని చూడాలని ఉంది' అని అన్నాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి.



# పరగడుపునే అల్లం రసాన్ని తాగండి- డయాబెటిస్, హైబీపీకి చెక్..!!



అల్లం ప్రతీ ఇంటా ఉంటుంది. ఆహార పదార్థాల్లో ఎక్కువగా వినియోగిస్తాం. అల్లం రుచి.. వాసన మాత్రమే కాదు. ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంకు ఎంతగానో ప్రాము ఖ్యత ఉంది. పలు రకాల ఔషధాల తయారీకి కూడా అల్లాన్ని ఉపయోగిస్తుంటారు. రోజూ ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ అల్లం రసం సేవిస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అల్లంలో ఉండే అనేక సమ్మేళనాలు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. జీర్ణ వ్యవస్థ మొదలు రక్తపోటు నియంత్రణ వరకు అల్లం మేలు చేస్తుందని చెబుతున్నారు. అల్లంలో ఉన్న ఔషధ గుణాలు పలు రకాల అరోగ్య సమస్యల పరిష్కారినికి మేలు చేస్తాయి. అల్లం రసం తాగడం వల్ల జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీంతో జీర్ణ శక్తి పెరుగుతుంది. అల్లంలో జింజరాల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఆహారం సులభంగా కదిలేలా చేస్తాయి. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అలాగే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి, గ్యాస్, పొట్టలో అసౌకర్యం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మెటబాలిజం కూడా పెరుగుతుంది. అధిక బరువు తగ్గటానికి అ?లం దోహదం చేస్తుంది. అల్లం రసాన్ని పరగడుపునే సేవిస్తుంటే అందులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ సమస్యలు ఉన్నవారికి అల్లం రసంతో ఉపశమనం ఉంటుంది. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలు అధికంగా ఉండడం వల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూ లించి శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు, రోగాలకు శరీరం వ్యతిరేకం గా పోరాడుతుంది. అల్లం రసం సేవించడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయో గించుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయ. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఇక, అల్లం రసం తాగడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలోకి వస్తుంది చెబుతున్నారు. అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీరంలోని అంతర్గత వాపులు తగ్గిపోతాయి. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉంటారు. ఇలా అల్లం రసం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు

# కీళ్ళ నొప్పులతో ఈ ఆహారాలు తింటున్నారా? నరకం చూస్తారు జాగ్రత్త!



చాలామంది ప్రస్తుత సమాజంలో కీళ్లనొప్పులతో బాధపడుతున్నారు. శరీరంలోని రెండు ఎముకల జాయింట్ల వద్ద కలిగే నొప్పి, మంట, వాపు వంటి వాటిని కీళ్ళనొప్పులుగా చెప్తారు. వీటినే ఆర్థరైటిస్ అంటారు. ప్రస్తుతం చాలా తీవ్రమైన కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. కీళ్ల నొప్పులు ఉన్నవారు వాటిని తగ్గించుకోవడానికి వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవడం మాత్రమే కాకుండా ఆహారపు అలవాట్లను, జీవనశైలిని మార్చుకోవాలి. కీళ్ళ నొప్పులు ఉంటే ఈ ఆహారాలు తినొద్దు ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తింటే కీళ్ల నొప్పులు మరింత తీవ్రతరమై జీవితం దుర్భరంగా మారుతుంది. కీళ్ల నొప్పులు ఉన్నవారు ఎటువంటి ఆహారాలను నివారించడం మంచిది. ఏమి తినకుండా ఉంటే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. కీళ్ల నొప్పులతో బాధపడేవారు ప్రాసెస్ చేసిన ఆహారాలను అస్సలు తినకూడదు. ఈ ఆహారాలతో కీళ్ళనొప్పులు తీవ్రం చక్కెర అధికంగా ఉండే ఆహారాలను, డీప్ ఫ్రై చేసిన ఆహారాలను, జంక్ ఫుడ్స్ ను తినకుండా ఉండడం మంచిది ఈ ఆహారాలతో కీళ్ల నొప్పులు తీవ్రతరం అవుతాయి. రెడ్ మీట్ ను, వేయించిన ఆహారాలను అస్సలు తీసుకోకూడదు. ఈ ఆహారాలలో చక్కెర, ఉప్పు మరియు అనారోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి నొప్పిని, వాపును పెంచుతాయి. ఇవి తీసుకున్నా సరే కీళ్ళ నొప్పులు బాధిస్తాయి... జాగ్రత్త అంతేకాదు కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉన్నవారు కొన్ని పాల ఉత్పత్తులను తీసుకోకుండా ఉంటే మంచిది .ముఖ్యంగా జున్ను, వెన్న వంటి వాటిని తినకుండా ఉంటే మంచిది. ఇవి కీళ్ల నొప్పులను మరింత పెంచుతాయి. మద్యం తీసుకోవడం వల్ల కూడా కీళ్ల నొప్పులు, వాపులు పెరుగుతాయి. మద్యం తీసుకుంటే ఇతర అనారోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. కనుక కీళ్ల నొప్పులతో బాధపడేవారు వీటిని తీసుకోకుండా ఉంటేనే మంచిది. 5 ఉప్పు, సంతృప్త కొవ్వులు, ప్యూరిన్ ల విషయంలో జాగ్రత్త అంతేకాదు తీసుకునే ఆహారంలో అధికంగా ఉప్పు ఉన్నా, అధికంగా సంతృప్త కొవ్వులు ఉన్నా, అధికంగా ప్యూరిన్ లు ఉన్న ఆహారం తీసుకుంటున్నా ఇవి కీళ్లనొప్పుల సమస్యను మరింత పెంచుతాయి. కూల్ డ్రింకులు కూడా కీళ్ల నొప్పుల ప్రమాదాన్ని పెంచుతాయి. కనుక కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఈ ఆహారాలకు దూరంగా ఉంటేనే మంచిది.

# బ్రౌన్ రైస్ అందరూ తినొచ్చా, ఏది బెస్ట్ – వీరు దూరంగా ఉండాల్సిందే..!!

తెల్ల బియ్యం.. బ్రౌన్ రౌస్. ఈ రెండింట్లో ఆరోగ్యానికి ఏది మంచింది. ఈ మధ్య కాలంలో బ్రౌన్ రైస్ వినియోగం బాగా పెరిగింది. ఆరోగ్య పరంగా బ్రైన్ రైస్ మంచి ఫలితాలు ఇస్తుందనేది నిపుణులు చెబుతున్న మాట. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో, ప్రీడయాబెటిస్ లక్షణాలను నివారించడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్?ను వైద్యులు సిఫార్స్ చేస్తుంటారు. ఎందుకుంటే బ్రౌన్ రైస్ ఆరోగ్యకరమైనదిగా పరిగణించడానికి ప్రధాన కారణాల్లో ఫైబర్ కంటెంట్ అని నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు బ్రౌన్ రైస్?లో 3.5 గ్రాముల ఫైబర్ ఉంటే తెల్లబియ్యంలో 0.6 గ్రాముల ఫైబర్ మాత్రమే ఉంటుంది. బ్రౌన్ రైస్ జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుం దని, రోజంతా కడుపు నిండిన అనుభూతి కలుగుతుందని పేర్కొన్నారు. దీంతో బరువు అదుపులో ఉంటుంది. బ్రౌన్ రైస్?లో మెగ్నీషియం, ఫాస్పరస్, మాంగనీస్ వంటి పోషకాలతో పాటు నియా సిన్, థయామిన్ వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. డయాబెటిస్ ఉన్న వారికి ఇది మంచి పోషక ఆహారం గా నిపుణులు సూచిస్తున్నారు. బ్రౌన్ రైస్ లో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. తెల్ల బియ్యం తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది,

# గ్లకోమా ఎందుకు వస్తుంది? ఎంత డేంజర్ ?



గ్లకోమా... ఒక ముఖ్యమైన కంటి పరిస్థితి. ఇది ప్రారంభంలో పరిష్కరించకపోతే దృష్టి నష్టానికి దారితీస్తుంది. గ్లకోమా విషయంలో ప్రతి ఒక్కరిలోను కచ్చితంగా అవగాహన అవసరం. అసలు గ్లకోమా ఎందుకు వస్తుంది? ఏ కారణంతో గ్లకోమా వస్తుంది? గ్లకోమా వచ్చినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి? నివారణ పద్ధతులు ఏమిటి? వంటివి ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసుకోవాలి. గ్లకోమా వస్తే దృష్టి నష్టం గ్లకోమా అంటే కంటి నరాలు దెబ్బ తినడం వల్ల కలిగే వ్యాధుల సమితి. ఇది కంటి నరం నుండి మెదడుకు సమాచారాన్ని పంపుతుంది. ఒకవేళ ఇది దెబ్బతింటే అది దృష్టి నష్టానికి దారి తీస్తుంది. సాధారణంగా కంటి లోపల ఒత్తిడి పెరగడం వల్ల కంటి లోపల నరాలు దెబ్బ తినడం వల్ల ఈ సమస్య వస్తుంది. గ్లకోమా సమస్య వస్తే రోగి ఒక్కసారిగా కంటి చూపును కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గ్లకోమా వచ్చేది ఈ కారణాలతో కాబట్టి ఈ కంటి సమస్యను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. తరచుగా కంటి అధిక ఒత్తిడి కారణంగా గ్లకోమా వస్తుంది. దీనికి చికిత్స చేయకపోతే ఊహించని నష్టం కలుగుతుంది. ముఖ్యంగా గ్లకోమా సమస్య వచ్చినప్పుడు దృష్టి మసకబారినట్లు కనిపిస్తుంది. లైట్ చుట్టూ హాలోగా, అలాగే పరిధి దృష్టి కూడా క్రమంగా కోల్పోవడం కనిపిస్తుంది. సాధారణ కంటి పరీక్షల ద్వారా ప్రారంభ గుర్తింపు చేసినట్లయితే దీనిని సమర్థవంతంగా నిర్వహించడానికి వీలవుతుంది. ఖనీలివతీవట ఃఎ గ్లకోమా విషయంలో వీరు జాగ్రత్త 45 ఏళ్లు పైబడిన వారిలోనూ అలాగే ఫ్యామిలీ హిస్టరీలో గ్లకోమా ఉన్న వారిలోనూ గ్లకోమా విషయంలో అప్రమత్తంగా ఉండాలి. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం, కంటి ఒత్తిడిని నిర్వహించడంలో మరియు ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చాలామందిలో ప్రారంభ దశలో గ్లకోమా లక్షణాలు కనిపించవు. చూపు మసకబారటం, చుట్టుపక్కల దృశ్యం కనిపించకపోవడం, కాంతి వలయాలు కనిపించడం వంటి లక్షణాలు మాత్రమే కనిపిస్తాయి గ్లకోమాను ఇలా గుర్తిస్తారు ఇక తీవ్రమైన గ్లకోమా లో కంటి నొప్పి, తలనొప్పి, వికారం మరియు వాంతులు కూడా కనిపిస్తాయి. కొన్ని సందర్భాలలో లక్షణాలు లేకపోయినా సాధారణ కంటి పరీక్షల ద్వారా గుర్తించవచ్చు. కంటి ఒత్తిడిని కొలవడం, కంటి నరాలను పరిశీలించడం మరియు దృష్టి క్షేత్రాన్ని పరీక్షించడం ద్వారా గుర్తిస్తారు. గ్లకోమా ని గుర్తించి చికిత్స చేయకపోతే దృష్టి నష్టపోయే ప్రమాదం ఉంటుంది. కనుక గ్లకోమా విషయంలో కచ్చితంగా జాగ్రత్తగా ఉండాలి.

# ఈ సీజన్ లో డయాబెటిస్ రోగులకు సూపర్ పండు ఇదే!




నేరేడు పండు.. వర్షాకాలంలో దొరికే అద్భుతమైన పండు. చాలామంది డయాబెటిస్ బాధితులు ఏ పండ్లు తినాలి అని ఆలోచిస్తూ ఉంటారు. వర్షాకాలంలో దొరికే ఈ సీజనల్ పండు డయాబెటిస్ బాధితులకు ఎంతో బాగా ఉపయోగపడుతుంది. నేరేడు పండు తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యల నుంచి బయటపడతారు నేరేడు పండ్లు మధుమేహాన్ని కంట్రోల్ చేయడంతో పాటు బరువు తగ్గడంలో దోహదం చేస్తాయి. నేరేడు పండ్లలో ఫుల్ పోషకాలు ప్రకృతి సిద్ధంగా లభించే నేరేడు పండ్లు మనకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వడానికి ఎంతో బాగా ఉపయోగపడతాయి. నేరేడు పండులో ఫుల్ గా పోషకాలు ఉంటాయి. నేరేడు పండులో విటమిన్ సి, విటమిన్ బి, క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్ తో పాటు ఇతర పోషకాలు ఉంటాయి. నేరేడు పండులో పుష్కలంగా ఉండే పోషకాలు మన శరీరానికి కావలసిన ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. డయాబెటిస్ బాధితులకు బెస్ట్ పండ్లు నేరేడు పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయం చేస్తుంది. నేరేడు పండు గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే పండు, కాబట్టి ఇది డయాబెటిస్ పేషెంట్స్ కు ఎంతో బాగా పనిచేస్తుంది. అయినప్పటికీ డయాబెటిస్ పేషెంట్స్ నేరేడు పండ్లను కూడా ఎక్కువ తినకూడదు. 10 నుండి 12 పండ్లను మాత్రమే తినాలి. 5 5 00:03 / 01:59 నేరేడు పండ్లతో ఆరోగ్యం నేరేడు పండ్లను తినడం వల్ల రక్తంలోని హిమోగ్లోబిన్ సమతుల్యం అవుతుంది. నేరేడు పండ్లలో ఉండే విటమిన్ సి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నేరేడు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని భావించేవారికి నేరేడు పండ్లు ఒక మంచి ఎంపిక. ? నేరేడు పండ్లు ఇలాగే తినాలి నేరేడు పండ్లు మన శరీరంలో వ్యర్థాలను బయటకు పంపించడానికి, కడుపుని శుభ్రం చేయడానికి, జీర్ణశక్తిని మెరుగుపరచడానికి దోహదం చేస్తాయి. అన్నిటికంటే డయాబెటిస్ బాధితులకు ఎంతో బాగా ఉపయోగపడే నేరేడు పండ్లను తినండి అయితే ముఖ్యంగా మితంగా తినాలి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు కచ్చితంగా గుర్తు పెట్టుకోండి.

# బెస్ట్ బ్రేక్ ఫాస్ట్ ఈ సీజనల్ ఫ్రూట్స్.. ట్రై చెయ్యండి!

ఆహారంలో సీజనల్ పండ్లకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. సమతుల్యమైన ఆహారం కోసం సీజనల్ పండ్లు తినడం చాలా ముఖ్యం. పండ్లు పోషక విలువలతో నిండినవి. ఇవి మన ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు మద్దతును ఇస్తాయి. మన ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అయితే సీజనల్ పండ్లను తినాలనుకునేవారు ప్రతి నెలకు సరైన పండ్లను ఎంచుకోవడంతో పాటు ఉదయం అల్పాహారంగా పండ్లతో ఆహారాన్ని ప్రారంభిస్తే మంచిదని పోషకాహార నిపుణులు చెప్తున్నారు. జనవరి నుండి మార్చి వరకు సిట్రస్ పండ్లు సంవత్సరం మొదటి త్రైమాసికంలో, నారింజలు, ద్రాక్ష పండ్లు మరియు నిమ్మకాయలు వంటి సిట్రస్ పండ్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ పండ్లు విటమిన్ అ తో సమృద్ధిగా ఉంటాయి. ఈ పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వాటిని మీ ఆహారంలో చేర్చడం శీతాకాలంలో సాధారణంగా ఉండే జలుబు మరియు ఫ్లూను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. ఇవి మీ ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తాయి. ఏప్రిల్ నుండి జూన్ వరకు బెర్రీలు ఏప్రిల్ నుండి జూన్ వరకు స్ట్రాబెర్రీలు మరియు బ్లూబెర్రీలు వంటి బెర్రీలు అందుబాటులోకి వస్తాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైబర్ వంటి వాటితో పుష్కలంగా ఉంటాయి. పుచ్చకాయలు, కర్బూజా పండ్లు కూడా ఈ సీజన్లోకి వస్తాయి. ఇక మామిడి పండ్లు కూడా ఇదే సీజన్ లో వస్తాయి, వీటిని తింటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి దోహదం చేస్తుంది. జూలై నుండి సెప్టెంబర్: చెర్రీ, ప్లమ్ పండ్లు జులై నుండి సెప్టెంబర్ పీచెస్, ప్లమ్స్ మరియు చెర్రీ పండ్లను తెస్తుంది. ఈ పండ్లు తీపి మరియు రసభరితంగా ఉంటాయి. ఇవి విటమిన్ ం మరియు అని అందిస్తాయి, చర్మ ఆరోగ్యం



మరియు దృష్టిని ప్రోత్సహిస్తాయి.? అక్టోబర్ నుండి డిసెంబర్: ఆపిల్స్ మరియు పియర్స్ ఆపిల్స్ మరియు పియర్స్ అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు మనకు బాగా దొరుకుతాయి. ఫైబర్ సమృద్ధిగా ఉండే వీటివల్ల జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఎక్కువసేపు తృప్తిగా ఉంచుతుంది. ఇవి తింటే కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.మీ ఆహారంలో సీజనల్ పండ్లను చేర్చడం రుచిని మెరుగుపరచడమే కాకుండా మొత్తం ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది.




# రాజాసాబ్ ముగింపులో ప్రభాస్




కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రీ కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు-గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.








# ఐశ్వర్-అభిషేక్ బచ్చన్‌ల విడాకుల పుకార్లు

## రూమర్స్‌ను మేము పట్టించుకోమన్న అభిషేక్




కొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విడాకులు అంటూ నానా రకాల రూమర్స్ వస్తున్నాయి. కానీ వాటిపై వీరిద్దరూ స్పందించట్లేదు. తరచూ వీరిద్దరూ వేర్వేరుగా కనిపిస్తుండటంతో ఈ రూమర్లు మరింత పెరుగుతున్నాయి. తాజాగా అభిషేక్ బచ్చన్ వీటిపై ఇన్ డైరెక్ట్ గా స్పందించాడు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని మా ఇంట్లో పెద్దగా పట్టించుకోం. కేవలం వర్క్ గురించి మాత్రమే మేం డిస్కస్ చేసుకుంటాం. ఖాళీగా ఉంటే అందరం కుటుంబ విషయాలను పంచుకుంటాం. మా అమ్మ, నా భార్య బయటి విషయాలను ఇంట్లోకి అస్సలు తీసుకురారు. బయట ఎన్ని రకాల రూమర్లు వచ్చినా వారు పెద్దగా పట్టించుకోరు. రీసెంట్‌గా ఇలాంటివి మా గురించి ఎక్కువగా వస్తున్నాయి అంటూ అభిషేక్ పరోక్షంగా తమ విడాకుల రూమన్స్‌పై తెలిపాడు. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉన్నాం. ఎలాంటి సమస్యలు లేవు. నేను ఐశ్వర్యరాయ్‌ను స్విట్జర్ లాండ్ లో 1995లో ఫస్ట్ -టైమ్ కలిశాను. అప్పుడే ఆమె నాకు ఎంతో నచ్చింది. ఫస్ట్ టైమ్ మేం డిన్నర్ కు వెళ్లాం. అప్పటి నుంచే ఇద్దరి మధ్య క్లోజ్ నెస్ పెరిగింది. ఆమె వ్యక్తిత్వం అంటే నాకు ఎంతో ఇష్టం. మా నాన్నగారి సినిమాల్లో నటిస్తుందని తెలిసి ఇంకా సంతోషించాను. మెల్లిమెల్లిగా ఇద్దరం ఒకరికొకరం అర్థం అయ్యాం. మా ఇద్దరి మధ్య అప్పుడు ఎంత ప్రేమ ఉందో ఇప్పుడు కూడా అంతే ఉంది. ఎప్పటికీ మేమంతా కలిసే ఉంటాం. నా కూతురు ఆరాధ్య అంటే మాకు ఎంతో ఇష్టం. ఇప్పటికీ ఆమెకు ఫోన్ లేదు. ఆమె మా ఇంటి గౌరవాన్ని కాపాడుతోంది. ఆమె ఎదుగుదల పట్ల మేం ఎంతో సంతోషంగా ఉన్నాం. ఎప్పటికీ ఆమె వ్యక్తిత్వానికి మేం గౌరవం ఇస్తూనే ఉంటాం అని చెప్పారు అభిషేక్ బచ్చన్.

# ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్ ..




సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.

# రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం ముంబై తారల ఆసక్తి

సౌత్ హీరోలు నార్త్‌లో సిసినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు. వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ఫ్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమీర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహ అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు- రీసెంట్లీ- పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు 15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.



# హీరోగా వస్తున్న టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్

టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు అభిషన్ జీవింత్. శశి కుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత అభిషన్ మరో సినిమాను తెరకెక్కిస్తాడు అనుకుంటే హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అభిషన్ హీరోగా అరంగేట్రం చేయబోతున్న ఈ సినిమాకు 'కరెక్టెడ్ మచ్చి' అనే టైటిల్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు- సమాచారం. అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించిన విషయం తెలిసిందే. చేసింది చిన్న పాత్రే అయిన తన నటనతో అందరిని మెప్పించాడు. అంచనాలు ఏర్పడ్డాయి. 'కరెక్టెడ్ మచ్చి' సినిమాకు టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రానికి కో-డైరెక్టర్‌గా పనిచేసిన అభిషన్ సహచరుడు దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**